19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం 12 డిసెంబరు 2025 పేజీలు 8



## ఒంగోలు, కావలికి అనుసంధాన రోడ్డు మార్గాన్ని మంజూరు చేయాలి

### కేంద్రమంత్రి గడ్కరీని కోరిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్‌గడ్కరీని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రామాయపట్నం పోర్టు నుంచి ఒంగోలుకు కావలికి అనుసంధానంగా రోడ్డు మార్గాలను మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని తెలిపారు.



పార్లమెంట్ భవనంలో లోక్‌సభ హౌస్ కమిటీ చైర్మన్ డాక్టర్ మహేష్‌శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

- పైప్‌లైన్ల ఏర్పాటు తరువాత సిమెంటు రోడ్లు ఏర్పాటు చేస్తాం
- నగరంలో పట్టాలు పేర్లు మార్చేందుకు చర్యలు తీసుకుంటాం
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.120 కోట్లతో అభివృద్ధి రూ.700 కోట్లతో నగరంలో
- రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు ఎన్నికలకు ముందు చెప్పినవన్నీ చేసి చూపుతాం: ఎమ్మెల్యే
- దామచర్ల జనార్ధన్‌రావు రూ.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో డ్రెయిన్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, తద్వారా నగరంలో మురుగు, వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. నగరంలోని పలు చోట్ల సుమారు రూ.5 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఆయన శంకు స్థాపనలు చేశారు. ముందుగా 19వ డివిజన్ భాగ్యనగర్ నాలుగోలైన్ నుంచి టుబాకో బోర్డు కార్యాలయం వరకు రూ.1.50 కోట్లతో నిర్మించనున్న భారీ డ్రెయిన్‌కు శంకుస్థాపన చేశారు. తరువాత 32వ డివిజన్ రాజీవ్‌నగర్ తేజస్విని అపార్ట్ మెంట్ వద్ద రూ.1.15 కోట్ల విలువైన రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తొమ్మిదో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో రూ.2.35 కోట్ల విలువైన డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ తాను ఎన్నికల్లో చెప్పిన విధంగా నగరంలోని అన్నీ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నానని చెప్పారు. ఇందిరమ్మకాలనీ, రాజీవ్ గృహకల్ప,జర్నలిస్టు కాలనీలలో మొదటి విడతలో కొన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేశామని, ఇప్పుడు మరలా మిగిలిపోయిన పనులు చేసేందుకు శ్రీకారం చుట్టామని వివరించారు. నగరంలో డ్రెయిన్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మొదట నగరంలోని అన్నీ ప్రధాన రోడ్ల వెంట డ్రెయిన్ల నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. 15 ప్రాంతాల్లో ప్రధానమైన 100 అడుగుల రోడ్లు గుర్తించి వాటి వెంట డ్రెయిన్లు నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. త్వరలో అమృత్ 2.0 పథకంలో ఒంగోలు నగరంలో కొత్త తాగునీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఆసందర్భంలో నగరంలోని పలు చోట్ల రోడ్లు పగలకొట్టి కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. అందుకని ప్రస్తుతం కొత్త

మిగతా 8లో



## జిల్లా విద్యాశాఖాధికారిగా రేణుక బాధ్యతలు

### జిల్లా కలెక్టర్ రాజాబాబుకు పుష్పగుచ్ఛం అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా విద్యా శాఖాధికారిగా సి.వి.రేణుక గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. ప్రకాశం భవనంలోని కార్యాలయంలో ఉద్యోగ బాధ్యత చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం నూతన డిఈవోకు కార్యాలయ అధికార, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులందరికి ప్రభుత్వ సేవలు అందాలి

### పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాన కార్యదర్శి విజయానంద్ కలెక్టర్లకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ప్రజలు సంతృప్తిచెందే విధంగా ప్రభుత్వ సేవలు అందించా లని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరా వతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ పథకాలపై ప్రజల సంతృప్తి, పెన్షన్లు పంపిణీ, దీపం పథకం, నిత్యావసర సరుకుల పంపిణీ, పారిశుద్ధ్యం ధాన్యసేకరణ తదిత రంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభ తరంగా అందించాలని చెప్పారు. రాష్ట్రంలో పెన్షన్లను నూరుశాతం పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో పారిశుధ్య కార్మికులు వారంలో రెండు రోజులు ఇంటి నుండి చెత్త సేకరణ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కార్యాల యాల్లో సులభతరంగా సేవలందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీడియో కాన్ఫ రెన్స్‌లో జెసి అర్.గోపాలకృష్ణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ, జిల్లా మేనేజర్ వరలక్ష్మి, సిపిఓ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీహరిహరక్షేత్రంలో ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి భజన

### ప్రత్యేక పూజల్లో శిద్ధా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హరిహర క్షేత్రంలో బుధవారం రాత్రి మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి మహా పడిభజన అత్యంత వైభవంగా జరిగింది. సర్వదీక్ష స్వాముల కీర్తనలతో స్వామి మహాపూజ ఘనంగా నిర్వహించారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ గార్ల అయ్యప్పస్వామి సేవా సమాజం ఆధ్వ ర్యంలో గోపాల గురుస్వామి ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యంశర్మ ఆధ్వర్యంలో సర్వదీక్షా స్వాములకు, భక్తులకు అల్పాహారం, అన్న ప్రసాదాల వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో శిద్దా సుధాకర్ చీమకుర్తి పరిసర ప్రాంతాలను చెందిన దీక్షా స్వాములు, ప్రముఖులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు





రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి గృహానికి మంచినీటి సరఫరా చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం రేపల్లె రూరల్ మండలం బేతపూడి పంచాయతీ లో జలజీవన్ మిషన్ ద్వారా 91 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గృహానికి వ్యక్తిగత మంచినీటి కనెక్షన్ ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించడమే ధ్యేయం అన్నారు. అలాగే నీటి సంరక్షణ గ్రే వాటర్ మేనేజ్మెంట్ సరిపడినంత త్రాగునీరు కనెక్షన్ ద్వారా అందించడమే లక్ష్యమన్నారు. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం నీటి ద్వారా వచ్చే వ్యాధులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుదని తెలిపారు. బేతపూడి పంచాయతీ పరిధిలో గ్రామీణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచన మేరకు 91 లక్షల రూపాయలతో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు అందించేందుకు పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. బేతపూడి పంచాయతీలో 58 లక్షల రూపాయలు నిధులతో 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల ట్యాంకులు నిర్మాణం చేసి పైపులైను ద్వారా 156 కుటుంబాలకు 22 లక్షల రూపాయలతో పైప్ లైన్ డి బోర్ ద్వారా 35 కుటుంబాలకు ఉయ్యూరు వారి పాలెం లో 11 లక్షల నిధులతో పైప్ లైన్ ద్వారా 65 గృహాలకు కుళాయి ల ద్వారా మంచినీటిని అందించేందుకు పనులు ప్రారంభిస్తున్నామని వేసవికాలం నాటికి ప్రతి గృహానికి మంచినీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోపాలకృష్ణ, గ్రామ సర్పంచ్ ఆలూరి పద్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుడితిపూడి నరసింహారావు, పరుచూరి రాఘవ, మాజీ ఉపసర్పంచ్ వాక వెంకటేశ్వరరావు, దేవగిరి రవి, యరగళ్ల ధర్మ తేజ,డొక్కు బుజ్జి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మండల అకాడమిక్ ఫోరం సందర్శన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, భట్టిప్రోలు(బిఆర్)నందు గురువారం మండల అకాడమిక్ ఫోరం పాఠశాల తనిఖీ నిర్వహించటం జరిగింది. ఈ తనిఖీ నందు మండల విద్యాశాఖ అధికారులు పి లాజరు, ఎన్ దేవరాజ్ మరియు ఎకడమిక్ ఫోరం సభ్యులు పాల్గొనడం జరిగింది. పాఠశాల విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలను, వివిధ పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. హుస్సేన్, ఉపాధ్యాయులు ఆత్మూరి సుబ్బారావు,రమాకుమారీ,వాణిశ్రీ, మాధవి లత పాల్గొన్నారు.



## విద్యార్థులకు టెస్టు పేపర్ బుక్స్ అందించిన దాత

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక తమన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల నందు చదువుతున్న బీసీ హాస్టల్ విద్యార్థులకు కుమారి సాదు హేమశ్రీ జ్ఞాపకార్థం వారి తండ్రి సాదు విజయకుమార్ గారు యూటీఎఫ్ చే ప్రచురింపబడిన టెస్ట్ పేపర్ పుస్తకాలను ఉచితంగా అందించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున రావు, ప్రధానోపా ధ్యాయులు చందులూరి రామ కోటేశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు అల్తాఫ్ సెన్,ఎస్ పున్నయ్య పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్నాస్త్రంతో పురుగు నివారణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అగ్నాస్త్రంతో పురుగు నివారణ చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గోవాడ లో నిర్వహించిన పొలంబడి కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ 100 లీటర్ల గోమూత్రం లో వేప, గానుగ, జిల్లేడు, పొగాకు ఆకులను మరియు పచ్చి మిరపకాయలు 5 కేజీలు మరియు చిన్నుల్లి 2 కేజీలు కలిపి బాగా మరిగించి 48 గంటలు బాగా ఆరబెట్టిన తరువాత వడపోసుకొని పంట పై పిచికారీ చేసుకున్నట్లయితే పెద్ద పురుగులు మరియు అన్ని రకాల పురుగులు చనిపోతాయని తెలిపారు. వరి పంట కి సంబంధించిన పురుగులు, తెగుళ్ళు, సూక్ష్మ పోషకాలు లోపాలు ఉన్న మరియు వాటి నివారణ చర్యలు కలిగిన పుస్తకాలు రైతులకు అందించారు. కార్యక్రమం లో గ్రామ ఉద్యాన సహాయకురాలు శ్రీలక్ష్మి వ్యవసాయ విస్తరణ అధికారులు కోటేశ్వరరావు, రేణుక, రైతులు పుట్టా సాంబశివరావు, నరిసెట్టి రమేష్ బాబు, మాకినేని ఏడుకొండలు, నరిసెట్టి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు కొనసాగుతున్న సద్ది



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అయ్యప్ప స్వామి దేవాలయం లో మాల ధరించిన స్వాములకు అందించే చద్ది కార్యక్రమం 19 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు దంపతులు అష్టోత్తర శతనామ పూజలు, పడి పూజలను చేశారు. అన ంతరం స్వాములకు చద్ది అందించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుపెనుమెత్స శ్రీనివాసరాజు,ఆట్ల వేణు మోహన్ రెడ్డి, పరిమి దత్తాత్రేయశర్మ, గాజుల శ్రీనివాసరావుతూనుగుంట్ల వెంకటసుబ్బారావు మెడతాటి శేషగిరిరావు, నాయుడు వెంకటనారాయణ, పసుపులేటి కొండలు స్వామి తదితర కమిటి సభ్యులుపాల్గొన్నారు.

## వేమూరు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యునిగా షేక్ బషీర్



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యునిగా షేక్ బషీర్ ఎంపికయ్యారు, గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి పద్మజ నేతృత్వంలో జరిగిన మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికలు షేక్ బషీర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మరి ఏ ఇతర పార్టీ నుంచి నామినేషన్లు దాఖలు కాకపోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ బషీర్ ఏకగ్రీవంగా ఎంపిక అయి నట్లు ప్రకటించారు అనంతరం బషీర్ చే పదవీ ప్రమాణం చేయించారు. 12 మంది సభ్యులు ఉన్న వేమూరు మండల పరిషత్ లో 11 మంది వైసీపీ సభ్యులు ఒక జనసేన సభ్యులు ఉన్నారు. కాప్షన్ సభ్యులు ఎన్నికకు తొమ్మిది మంది సభ్యులు హాజరయ్యారు. మండల పరి షత్ కోఆప్షన్ సభ్యుని ఎన్నికను జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మిలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్,తహసిల్దార్ సుశీల,మండల పరిషత్ అధికారులు ఉన్నారు.

## ఏటిమొగ్గలో సముద్రపచ్చి సాగు పరిశీలన



చిన్నగంజాం మేజర్ న్యూస్ : చిన్నగంజాం మండలం వెలుగు డిఆర్డీ ఆధ్వర్యంలో పెదగంజాం పంచాయతీ పరిధిలోని ఏటిమొగ్గ గ్రామంలో జరుగుతున్న సముద్రపచ్చి (సీవీడ్) సాగును విజయవాడ సమాజ అభివృద్ధి సంస్థ నుండి వచ్చిన ఉన్నతి సంచాలకులు వి. శివశంకర ప్రసాద్, జలచర నిపుణులు డాక్టర్ వి.వి. రావు మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం ఈ సాగు వ్యక్తిగతంగా కొందరు రైతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో, సాగు విధానాలు, దీని ద్వారా ఎన్ని కుటుంబాలకు ఉపాధి లభిస్తోంది, ఇందులో పనిచేస్తున్నవారు డ్వాక్రా మహిళలేనా కాదా అనే అంశాలపై అధికారులు వివరాలు సేకరించారు. సముద్రపచ్చి సాగు పద్ధతులు, గ్రామీణులకు కలిగే లాభాలు, భవిష్యత్తులో ఈ సాగును మహిళల చేత నిర్వహించాలనే సాధ్యాసాధ్యాలపై శివశంకర ప్రసాద్ ప్రత్యేకంగా సమాచారం తెలుసుకున్నారు. ఈ ప్రణాళికను ప్రభుత్వానికి పంపించి, అనుమతులు లభించిన తర్వాత డ్వాక్రా మహిళల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలనే ఆలోచనను వెల్లడించారు. సముద్రపచ్చి సాగు గ్రామీణ మహిళలకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించగలదని, ఈ కార్యక్రమంలో పనిచేసే వారే యజమానులుగా మారే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సంస్థ వెంకట్రావు, సహాయ ప్రాజెక్టు నిర్వాహకులు రవీంద్రబాబు, జిల్లా ప్రాజెక్టు నిర్వాహకులు సనిత, సుబ్బారావు, సమాజ సమన్వయకుడు స్వామి, గ్రామ సంఘ సమన్వయకర్త మరియమ్మ పాల్గొన్నారు.

## మీకోసం ఫిర్యాదుపై విచారణ



కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలోని మూగచింతల గ్రామానికి చెందిన చాగంటి హరినారాయణ అక్క మాలపాటి రాజ్యం మేనల్లుడు మాలపాటి అనిల్ కుమార్ ఇద్దరూ కలిసి తన పొలాన్ని అమ్మనివ్వకుండా, సాగు చేసుకోనివ్వకుండా, కౌలుకి ఇవ్వనివ్వకుండా అడ్డుకుంటూ తనను ఇబ్బంది పెట్టుతున్నారని ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు కొండెపి ఎస్సై బి.ప్రేమ్ కుమార్‌కు అక్కడి వివరాలు సేకరించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించగా ఆదేశాల మేరకు కొండెపి ఎస్సై బి.ప్రేమ్ కుమార్ గురువారం సిబ్బందితో కలిసి ఫిర్యాదిదారుడి ఇంటికి వెళ్లి హరినారాయణ నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన అక్క మేనల్లుడిని పిలిపించి మాట్లాడటం జరిగిందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న ఆస్తి వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని వారికి సూచించారు. హరినారాయణపై దౌర్జన్యం లేదా దాడికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు యస్ఐ తెలియజేశారు.



## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకం

వేటపాలెం, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం సెయింట్ మేరీస్ జూనియర్ కాలేజీలో ఈనెల 9, 10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -14 విభాగంలో రాష్ట్రస్థాయి బాల, బాలికల ఫెన్సింగ్ ఫాయిల్ టీం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న ఎం. దీపక్ రామ్ హర్షిత్ గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తలమల. దీప్తి తెలియజేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ సెక్రటరీ బుద్ధి. మోహన రావు విద్యార్థిని అభినందిస్తూ 1000 రూపాయలు బహుకరించారు. పిఈటి లు కర్ల. నాగేశ్వరరావు, తోట. వెంకటేశ్వర్లు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.



## ఉచిత పశు వైద్య శిబిరం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మరప గుంటల గ్రామంలో పశు గర్భకోశ వ్యాధులు ఉచిత పశు వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.నరేంద్ర రెడ్డి(హెచ్చయంపాడు), డా.హనుమాన్ సాహెబ్ పశు వైద్య అధికారి వెలిగండ్ల, డా.కె.రాజశేఖర్ రెడ్డి, పశు వైద్య అధికారి కె.వి.పల్లి), డా. కె. శ్రీకాంత్ రెడ్డి పశు వైద్య అధికారి (కె.కె.మిట్ల), మండల పార్టీ అధ్యక్షులు కె.ఇంద్రభూపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎద్ల కొండ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో రైతులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేయబడింది. నట్టల నివారణకు 36 కేసులు నమోదు చేసినట్లు వారు తెలిపారు. పెయ్య దూడలు మాత్రమే పుట్టే వీర్యం, పశువుల పోషణ ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు. ఎండోమెట్రియోసిస్ కేసులను పరిశీలించి చికిత్స చేయడంతో పాటు, పాలు ఉత్పత్తి చేసే రైతులకు మినరల్ మిక్చర్, మల్టీవిటమిన్ టాబ్లెట్లు, లివర్ టానిక్స్ పంపిణీ చేశారు.




## పేస్‌లో యాంటీ డ్రగ్ ప్లెడ్జ్, సిగ్నేచర్ క్యాంపెయిన్

టంగుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్ ప్లెడ్జ్ మరియు సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అలాగే విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొని సంతకాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కళాశాల ఈగల్ పనిచేస్తుందని అవగాహన సదస్సులు (డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావంపై విద్యార్థులను చైతన్య పరచడము విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై మార్గదర్శనం అందించడం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికే మూర్తి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, ఏవో ఎం. రాంబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కళాశాల ఈగల్, క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. బ్రహ్మం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.



## అధికార భాషా సంఘం అధ్యక్షుడికి అరుణ, అంకమ్మరావుల సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవల మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా నియమితులైన పూల త్రివిక్రమ్‌రావు గురువారం విజయవాడ పున్నమి ఘాట్ ప్రాంగణంలో పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన్ని కలిసి నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ మరియు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావులు సభలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణ, భాషా సంస్కారం, భావవ్యక్తీకరణకు అందరూ తగిన ప్రాధాన్యత నివ్వాలని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. తెలుగు భాషాభివృద్ధికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ,వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాషా సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ టిడి జనార్దన్, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, వివిధ అకాడమీల అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ, ఆర్.డి.విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## జెవిసి హైస్కూలులో విద్యాశాఖ తనిఖీ

నాగులుప్పులపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని తిమ్మసముద్రం జేవీసీ ఎయిడెడ్ హైస్కూల్లో గురువారం విద్యాశాఖ అధికారుల బృందం తనిఖీ చేసింది. పాఠశాలలో వార్షిక ఇన్స్పెక్షన్లో భాగంగా తనిఖీ చేసినట్లు ఎంఈవో-2 ఈవీ రమణయ్య తెలిపారు. ఈ బృందంలో ఒంగోలు మండల ఎంఈవో కిషోర్బాబు, హెచ్. నిడమనూరు హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను, విద్యార్థుల నమోదు, హాజరు పట్టీలను పరిశీలించారు. ఉపాధ్యాయుల పోస్టుల రికార్డులను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు వివరించనున్నట్లు తెలిపారు.



# ఏడాదిలోనే ప్రజలకు చేరువగా 'మెడిక్యూర్' వైద్యసేవలు

### తొలి ఏడాది వార్షికోత్సవ సంబరాలు, సెమీ క్రిస్మస్ వేడుకలు

### కేక్ కట్ చేసిన హాస్పిటల్ అధినేతలు, వైద్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరలోని రామ్ నగర్ 4వ లైన్‌లో ఉన్న మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి సంవత్సర వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ జోష్న, డాక్టర్ రవళి, మేనేజర్ సుధాకర్, వైద్య బృందం హాస్పిటల్ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు హాస్పటల్ మొదటి సంవత్సర వార్షికోత్సవ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే మెడిక్యూర్ వైద్య సేవలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కొన్ని రాయితీలపై వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మెడిక్యూర్ వైద్యశాలకు వస్తే ఎలాంటి రోగాలైన క్యూర్ చేసుకొనే వెళతారనే ధీమాను జిల్లా ప్రజలకు ఏడాదిలోనే కలిగించినందుకు చాలా సంతోషంగా ఉందని యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఇదే వేడుకలో సెమీ క్రిస్మస్ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్లు క్యాజువాలిటీ టీం, జిఐసియు ఇంచార్జ్, కాత్ ల్యాబ్ ఇంచార్జ్, ఫార్మసీ ఇంచార్జ్ ఫ్రంట్ ఆఫీస్ ఇంచార్జ్ ల్యాబ్ ఇంచార్జ్, ఫ్లోర్ ఇంచార్జ్ ఇన్సూరెన్స్ టీం, ఒటి టీం హౌస్ కీపింగ్ ఇంచార్జ్, హాస్పటల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







## టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా వెంకట్రావు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: డివిజనల్ టెలిఫోన్ అడ్వయిజరీ కమిటి మెంబర్‌గా ఒంగోలుకు చెందిన వైసిపి నాయకులు రాయిని వెంకట్రావు నియమితులయ్యారు. ఈమేరకు గురువారం బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తనకు అవకాశం కల్పించిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి, రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావుకు, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డికి, ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి చుండూరి రవిబాబుకు గురువారం రాయిని వెంకట్రావు ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.



## స్క్రబ్ టైఫస్‌పై అవగాహన అవసరం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పురపాలక సంఘం నందు స్క్రబ్ టైఫస్‌పై రివ్యూ మీటింగ్ జరిగింది. స్క్రబ్ టైఫస్ అనే జ్వరం ఎక్కువగా పొలాల్లో పనిచేస్తున్న, గడ్డి పైన ఆడుకునే పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుంది. స్క్రబ్ టైఫస్ అనేది చిన్న కీటకం కాటు వల్ల వస్తుంది. సరైన సమయంలో దీనికి చికిత్స చేయటం ఎంతో అవసరం. చిగురుటాకు అనే చిన్న కీటకం ఈ బ్యాక్టీరియాని వ్యాపింప చేస్తుంది. ఇది గడ్డి, పొలాల్లో ఎక్కువగా ఉంటుంది. ఈ కీటకం కుట్టినప్పుడు బ్యాక్టీరియా రక్తంలోకి చేరుతుంది. కాటు వేసిన మూడు నుంచి పది రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. కాటు ఉన్నచోట నల్లటి మచ్చ, అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి రావడం జరుగుతుంది. కావున పట్టణ ప్రజలు అవగాహన కలిగి జాగ్రత్తలు పాటించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## బీసీ హాస్టల్‌ను పరిశీలించిన డిప్యూటీ ఎంపిడివో

సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మద్దులూరు రులో గురువారం డిప్యూటీ ఎంపీడీవో యు. అరుణ్ కుమారి, స్థానిక బీసీ హాస్టల్, రెండవ అంగన్‌వాని కేంద్రం భవనాలను, ఎస్ఎస్ ట్యాంకులు, సిపిడ బ్యూఎస్. వాటర్ స్కీముల క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, మద్దులూరు గ్రామ దెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మలపాడులో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: కొమ్మాలపాడులో రూ.40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టిడిపి నాయకులు దరియా హుస్సేన్ బుజ్జి సిపాయి మసూద్ చెన్నుపల్లి నాగూర్ అసిపు తదితరులు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## 1,850 గ్రాముల గంజాయి స్వాధీనం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ఎఐ దాసరి ప్రసాద్‌కు రాబడిన సమాచారం మేరకు చీమకుర్తి మండలంలోని జి.ఎల్.పురం గ్రామంలోని ఎస్‌టీకాలనీ వద్ద గంజాయి అమ్ముతున్న నాగులూరి మార్తమ్మ భర్త చిన్న యోగయ్య, మహిళను తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేసి ఆమె వద్ద ఉన్న 1.850 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మార్తమ్మకు గంజాయి అమ్మిన మరో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## వేలమూరిపాడు రోడ్డులో చిల్లచెట్ల తొలగింపు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని బట్టిబడి నుంచి వేలమూరిపాడు రోడ్డులో చిల్లచెట్లు తొలగింపుకు గురువారం చర్యలు చేపట్టారు. వేలమూరిపాడు నుంచి బట్టిబడికి వచ్చే దారిలో స్కూల్ పిల్లలు మరియు పొలాలకు వెళ్ళే రైతులకు ఇబ్బందికరంగా చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉండన్న విషయాన్ని ఇటీవల మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే స్పందించిన విద్యుత్ శాఖా మంత్రి మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఆ మేరకు మున్సిపల్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన ప్రొక్లైన్ తో చెట్లు తొలగించటం జరిగింది. అడిగిన వెంటనే తమ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు మున్సిపల్ అధికారులకు కాలనీ వాసులు, రైతులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ రోడ్డును భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సిమెంటు రోడ్డు వేయవలసిందిగా వారు కోరారు.

## బీసీ హాస్టల్‌ను పరిశీలించిన డిప్యూటీ ఎంపిడివో

సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మద్దులూరు రులో గురువారం డిప్యూటీ ఎంపీడీవో యు. అరుణ్ కుమారి, స్థానిక బీసీ హాస్టల్, రెండవ అంగన్‌వాని కేంద్రం భవనాలను, ఎస్ఎస్ ట్యాంకులు, సిపిడ బ్యూఎస్. వాటర్ స్కీముల క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, మద్దులూరు గ్రామ దెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వార్షికోత్సవ వేడుకలో ఆకుపాటి కుటుంబం

- అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదానం

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ - రేణుకా దంపతుల వివాహ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక సందర్భంలో ఆకుపాటి వెంకటేష్ తండ్రి ఆకుపాటి రమణయ్య వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాలలు ధరించిన




స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వార్షికోత్సవ వేడుకలో గ్రామస్తులు, పామూరు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకుపాటి కుటుంబం చూపిన దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థాన నిర్వాహకులు ఆగుపాటి కుటుంబ సభ్యులకు స్వామి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గుత్తి రాజా, ఆకుపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడే కొత్తకోట పంచాయతీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3.00 లకు గిద్దలూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించనున్నారు. కొత్తకోట పంచాయతీలో భూగర్భ జలాలను పెంచే 'వాటర్ షెడ్'లను, నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం, వాటర్ ప్లాంట్, రైతు సేవా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, సిమెంట్ రోడ్లను ప్రారంభించనున్నారు. గిద్దలూరు మండలంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనాలన్నారు.



## మాస్టర్ ప్లాన్‌పై ప్రజాభిప్రాయ సదస్సు

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో గురువారం మాస్టర్ ప్లాన్ అవగాహన సదస్సు జరిగింది. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, భావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణాభివృద్ధి, రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులు ప్రజల సూచనలు నేరుగా స్వీకరించారు. శిఖరం వారి వీధి-నారాయణ స్కూలు రోడ్డుపై ప్రతిరోజూ ఉదయం-సాయంత్రం తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు సమావేశంలో తెలిపారు. రహదారి సన్నగా ఉండడం, స్కూలు బస్సులు-ఆటోలు-రెండు చక్రాల వాహనాలు ఒకేసారి తిరగడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతోందని పేర్కొన్నారు. అధికారులు పలుమార్లు చెప్పినా స్పందించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తిశ్రద్ధలు ఉండాలి: ఎమ్మెల్యే

కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్లో పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు జీవిత పాఠాలను బోధించారు. విద్యార్థుల ప్రవర్తన నియమావళిని, ఉన్నత స్థాయికి చేరడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ చే రూపొందించబడి ,భారత ప్రభుత్వ కాపీరైట్స్ డిపార్ట్మెంట్ నుండి పేటెంట్ హక్కులను పొందిన ప్రతిజ్ఞ పాఠం ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రతిజ్ఞలోని వివిధ అంశాలను విపులంగా విద్యార్థులకు వివరించి వారికి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా నేటి తరం విద్యార్థులు తల్లిదండ్రుల



పట్ల గురువుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, సమాజంలో ఉన్నత స్థితికి చేరిన తర్వాత సమాజం కోసం మరల కొంత సమయాన్ని వెచ్చించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. బద్ధకం నిర్లక్ష్యం అనే రెండు ప్రధాన శత్రువులను జయిస్తే ప్రపంచంలో దేనినైనా జయించవచ్చు అని విద్యార్థులకు హితవు పలికారు.నేటితరం విద్యార్థుల అభ్యున్నతికి పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనింగ్ క్లాసులు ఎంతగానో ఉపయోగపడతాయని , విద్యార్థుల్లో మంచి మార్పుల కోసం కృషి చేస్తున్న అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుగుణమణి, పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు పెనుమత్స నాగరాజు (చిన్నబాబు) పేరాల రమేష్ ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 14న త్రిపురాంతకం క్షేత్రంలో సనాతన ధర్మ సమావేశం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయ సమీపంలో గల కె.కె.కె ట్రస్ట్ భవన సముదాయంలో సనాతన ధర్మం జాతీయ స్థాయిలో బోర్డు ఏర్పాటు చేయాలని అందుకోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు భైరవకోన పీఠాధిపతి శ్రీ త్రిపుర భైరవ నందేశ్వర స్వామి త్రిపురాంతకంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని పలు రాష్ట్రాల నుండి సాధువులు సాధు పుంగవులు సాధుసంతులు యోగులు సాధువులు నాగసాధువులు తదితరులు సనాతన ధర్మం గురించి మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ భైరవానందీశ్వర స్వామి వెల్లడించారు. ఈ సందర్భంగా త్రిపురాంతకంలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో సనాతన ధర్మం కోసం జాతీయ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని అందుకోసం భక్తి



భావం గల ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతక క్షేత్ర పరిరక్షణ విభాగ్ అధ్యక్షులు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా సభ్యులు యామర్తి ధనుంజయ రావు, విశ్వ హిందు పరిషత్ జిల్లా కోశాధికారి చీతిరాల గురుస్వామి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## శివస్వాముల ఇరుముడి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు శివమాలధారణ స్వాములు పలువురు ఇరుముడి కట్టుకోవడంతో దేవస్థానం ఆవరణ కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో శివమాలధారణ స్వాములచే హోమపూజలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.

# నమ్మిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తా: మాజీ ఎమ్మెల్సీ అన్నం

బాపట్ల, మేజర్‌న్యూస్: నమ్మిన ప్రతి ఒక్కరికి అన్నివేళలా అండగా నిలుస్తానని మాజీ శాసనమండలి సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. అన్నం సతీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో గురువారం సతీష్ కు అన్ని మతాల పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. వేలాది సంఖ్యలో నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాల అభిమానులు, నాయకులు అన్నం సతీష్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కేకులు కట్ చేయడంతో పాటు, నరాలశెట్టివారి పాలెం, భారతీయ జనతా పార్టీ కార్యాలయం, నల్లమోతు వారి పాలెం,యాజలి



గ్రామాలలో అభిమానులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేశారు. సతీష్ ఫుడ్ పార్క్ ప్రాంగణంలో వేలాది మందికి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి ఏర్పాటుచేసిన కేకులను కట్ చేసి పంచి పెట్టారు.కోలాహలంగా నియోజకవర్గంలో సతీష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ తన పుట్టినరోజును పురస్కరించుకొని తనపై చూపించిన ప్రేమను రాగాలను ఎప్పటికీ మర్చిపోనని ప్రతి ఒక్కరిని పేరుపేరునా గుర్తు పెట్టుకుంటానని చెప్పారు. తన వద్ద అధికారం ఉన్న, లేకపోయినా నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు పార్టీలకు అతీతంగా నాయకులు తనను ఒక సోదరుడుగా నమ్మి ఎంతో ప్రేమను పంచుతున్నారని పేర్కొన్నారు. తనకు అధికారం ఉన్న లేకపోయినా తనను నమ్మి వచ్చినా ప్రతి ఒక్కరికి ధైర్యంగా నిలబడతానని ఏటువంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు ముందుండి నడుస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. పుట్టినరోజు సందర్భంగా వివిధ గ్రామాలలో,వార్డులలో వేడుకలు నిర్వహించిన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పశురైతుల సంక్షేమానికి కూటమి ప్రాధాన్యత: టిడిపి నాయకులు





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం పశుపోషకులు పశురైతుల ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పలువురు టిడిపి నాయకులు అన్నారు. గురువారం మండలంలోని సిఎస్ పురం పంచాయతీ ముండ్లపాడు గ్రామంలో రాష్ట్రప్రభుత్వ పశుగణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో పశువుల్లో గర్భకోశ వ్యాధుల చికిత్స వ్యాధుల నివారణ అవగాహన శిబిరాన్ని అధికారులతో కలిసి టీడీపీ నాయకులు ప్రారంభించారు.ఈసందర్భంగా పశువైద్య అధికారులు ప్రభుత్వం పశపోషకుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. ఈసందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కృషిచేస్తూ పశుపోషకుల రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పశురైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈసందర్భంగా గర్భకోశ చికిత్సలు 28,సాధారణ కేసులు 21,కాఫ్ డీవార్మింగ్ 54 పశువులకు చేసినట్లు అదేవిధంగా రైతులకు మినరల్ మిక్చర్, మల్టీవిటమిన్ టాబ్లెట్స్, లివర్ టానిక్ ఇతర మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయం సంచాలకులు డాక్టర్ ఆర్.రమేష్(సిఎస్ పురం), డాక్టర్ జి.శ్రీనివా సులు రెడ్డి(కనిగిరి), డాక్టర్ పి.వి.ఆర్.నరేంద్రరెడ్డి (హనుమంతు నిపాడు), మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, డాక్టర్ ఆర్.హనుమాన్ సాహెబ్, సంచార ఆరోగ్యసేవ డాక్టర్ పి.జయవెంకటసాయి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, రేనాటి వెంకటేశ్వర్లు, గ్రంధిహేమసుందరం, తోట చిన్న, మహబూబ్ బాషా, స్థానిక నాయకులు, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర, మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు చురుకైన పాత్రలో పని చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రజలకు సక్రమంగా అందించాల్సిందిగా. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులు అందించాలని అలాగే, ప్రధాన మంత్రి జాతీయ ఆరోగ్య కార్డులు (%ూవీజీూ%) లబ్ధిదారులైన కుటుంబాలకు అందించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 9,600 లబ్ధిదారుల ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నాయి. ఈ-కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని సూచించారు. వైద్యశాలల్లో ఔషధాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ముందస్తు ఇండెంట్ పంపి సరిపడా మందులు సిద్ధం ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల తీరప్రాంతం కావడంతో మొక్కలు, చెట్లు ఎక్కువగా ఉన్నందున పాముకాటుకు గురైన వ్యక్తులకు తక్షణం వైద్యం అందించేందుకు సంబంధిత ఔషధాలు ప్రతి వైద్యశాలలో ఉండేలా చూడాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా ప్రభుత్వ వైద్య శాలల్లో మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన పొందే విధంగా సేవలను విస్తరించాలంటూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఏపీ వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెబోయిన కిషోర్‌కు నివాళి

- యువ నాయకుడి ఆకస్మిక మరణం తీరనిలోటు
- హైదరాబాద్‌లోని నివాసంలో దశదినకర్మ
- ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రుల ఘన నివాళులు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిరగలదిన్నె గ్రామానికి చెందిన టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య కుమారుడు మల్లె బోయిన కిషోర్ యాదవ్ అకస్మాత్తుగా మృతి చెందడం టిడిపి వర్గాల్లో, కుటుంబం, అనుచరులలో తీవ్ర విషాదాన్ని రేకెత్తించింది. గురువారం హైదరాబాదులోని ఈసీఐఎల్ హెచ్.బి కాలనీ, మౌలాలి ప్రాంతంలో మల్లె బోయిన బాల బ్రహ్మయ్య నివాసంలో కిషోర్ యాదవ్ దశదినకర్మ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కిషోర్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్),ఆవుల రమణమ్మ,బొట్ల నాగార్జున, పోకా లోకనాదం, ఆరెకొండ హరిప్రసాద్,ఆవుల సుబ్బయ్య,మల్లె బోయిన బ్రదర్స్, కొలనీడి రామక్రిష్ణ, గోళ్ళ వెంకటేశ్వర్లు, చిన్నిగారి రాజా, కామేపల్లి సూర్య తదితరులు పాల్గొని మల్లె బోయిన కిషోర్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## బాపట్ల ఆర్టీసీ బస్టాండ్‌లో కలెక్టర్ పరిశీలన

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో కలెక్టర్ ప్రయాణికులతో మాట్లాడి, పాత బస్సు స్టాప్ సౌకర్యాలను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక సౌకర్యాల ప్రభావం పై వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ సూచనల ప్రకారం, బస్టాండ్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచబడాలి. బాపట్ల బస్టాండ్‌లో 7 ప్లాట్‌ఫారమ్‌లు ఉండగా, రోజుకు 100కు పైగా బస్సులు వస్తాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు తెలిపారు. కలెక్టర్ ప్లాట్‌ఫారమ్‌ల వద్ద పరిశీలన చేసిన వెంటనే పారిశుద్ధ్య కార్మికులను నియమించుకోవాలని, తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, బస్టాప్‌లోని రో ప్లాంట్ ద్వారా తాగునీటి సౌకర్యం అందజేయాలని, కుర్చీలు సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాటు చేయాలని, వాణిజ్య అద్దెలు క్రమంగా వసూలు అవుతున్నాయా అని ఆరా తీశారు. డిపో మేనేజర్ కార్యాలయం, డ్రైవర్ల స్టాఫ్ రెస్ట్ రూమ్‌లు కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ షాలీమా తదితరులు పాల్గొన్నారు

## మార్టూరు రోటరీ క్లబ్ స్థాపించి 40 పూర్తి



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరును స్థాపించి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రోటరీ డిస్ట్రిక్ట్- 3150 గవర్నర్ ఎస్.వి.రాం ప్రసాద్ అఫీషియల్ హాజరైయారు. దీనిలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత మార్టూరు పంచాయతీ వారితో కలసి మార్టూరు పెద్ద ఖానా వద్ద రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటడం జరిగింది. తరువాత శ్రీహర్షిని విద్యాస ంస్థల ప్రాంగణంలో బ్లడ్ క్యాంప్ నిర్వహిం చారు. విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు, దంత పరీక్షలు మరియు జనరల్ పరీక్షలు చేశారు. అనంతరం దర్శి నుంచి అంబటిపూడి రోడ్డు నందు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేశారు. శ్రీ హర్షిని స్కూల్ నందు ఒక రోటరాక్ట్ క్లబ్ మరియు వీరగంధం డిగ్రీ కాలేజ్ నందు ఒక రోటరాక్ట్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఎస్వీ రాంప్రసాద్, రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివ రావు, సెక్రటరీ చెరుకూరి నాగేశ్వరరావు, ట్రెజరర్ గోనుగుంట్ల రవి బాబు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు సభ్యులు మరియు పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, శ్రీ హర్షిని విద్యాసంస్థల ప్రిన్సిపల్ గడ్డం ఆంజనేయులు,మార్టూరు సిఐ ప్రజలు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ళ గ్రామంలో గల సాంఘిక సంక్షేమ హాస్టల్ ను మండల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసులు పరిశీలించారు. విద్యార్థులకు మెన్ ప్రకారం భోజనం కల్పించాలని ఆయన కోరారు. వంటశాలను ఆయన పరిశీలించారు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉంటున్నది వసతి సదుపాయాలపై విద్యార్థులను ఆరాధించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్, ఆర్ డబ్ల్యు ఎస్ఏఈ హనుమాన్ బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్యే రామభూపాల్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రామ భూపాల్ రెడ్డి(89) స్వర్గస్తులయ్యారు. వయసు రిత్యా కొద్దిగా రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న రామ భూపాల్ రెడ్డి బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. రామ భూపాల్ రెడ్డి టిడిపి నుంచి పోటీ చేసి 1994 ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి వైసిపి స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే రామ భూపాల్ రెడ్డి అంత్యక్రియలు అంత్యక్రియల కోసం ఆయన స్వగ్రామమైన అనుములవీడు గ్రామానికి శుక్రవారంకి తరలించనున్నట్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. రామభూపాల్ రెడ్డి మృతితో పలువురు విచారం వ్యక్తం చేస్తూ ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు.



## పథకాలు అందరికీ చేరాలి

పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రజలకు దరి చేరేలా చూసుకోవాలని మండల డిప్యూటీ ఎంపీడీవో హజరత్ అలీ అన్నారు. గురువారం మండలంలోని బోడవాడ సచివాలయాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పథకాల అమలు, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. రికార్డులు తప్పనిసరిగా సరిగా ఉంచాలని, సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యావారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, బోడవాడ గ్రామ కమిటీ అధ్యక్షులు దొడ్డా కోటిలింగం, బూత్ ఇంచార్జ్ దండిబోయిన మల్లికార్జున యాదవ్, ఐ టిడీపీ మండల కోఆర్డినేటర్ జింక మధు, పత్తిపాటి నరసింహ, సచివాలయ సిబ్బంది గోపికృష్ణ, వీఆర్వో మహమ్మద్ రఫీ, వీఆర్ఏ వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తోట సుధీర్‌ను కలిసిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్‌ను కాకినాడలోని వారి నివాసంలో గురువారం పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. రేషన్ సరఫరా, గ్రామీణ ప్రాంతాల్లో సరైన డెలివరీ, స్థానిక సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల కోసం ఉన్న సేవలు మరింత సమర్థవంతంగా అందించబడేలా చూడాలి అన్నారు.

## విద్యాశాఖ జిల్లా అధికారిగా డి.శ్రీనివాసరావు



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యాశాఖ జిల్లా అధికారిగా డి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి బాపట్ల జిల్లాకు బదిలీపై వచ్చిన డి.శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ని కలసి మొక్కను అందజేశారు. అనంతరం డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు.

## రైతు నేల ఖాళీగా ఉండనివ్వం





పామూరు, మేజర్ న్యూస్ : రైతు నేల ఖాళీగా ఉండనివ్వం పంటలు వేసుకునేందుకు ముందుగానే నీటివిడుదల చేశాం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మోపాడు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 16 అడుగుల నీరు మాత్రమే ఉన్నప్పటికీ, రిజర్వాయర్ కింద ఉన్న భూమిలో పంటలు వేసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నందున ముందస్తు చర్యగా గురువారం నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్ వద్దకు చేరుకుని నీటివిడుదల చేశారు. అధికారులు సాంకేతిక సిబ్బందితో ప్రవాహ స్థాయిని పరిశీలించారు. పంటకు మొదటి నీరు కీలకమని గుర్తుచేసిన ఆయన రైతులు వెనకాడకుండా సాగు ప్రారంభించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరు బోయిన నరసింహారావు, బొల్లా నరసింహారావు, మోరు బోయిన గిడ్డయ్య, ఇరిగేషన్ అధికారులు, రిజర్వాయర్ ఆయకట్టు దారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ మోడల్ టెస్ట్



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గొబ్బూరు నందు నవోదయ మోడల్ టెస్టు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరాజు గట్టు కాంప్లెక్స్ చైర్మన్ గారైన ఎస్కే రసూల్ ఈ మోడల్ టెస్ట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులైన పి. వెంకటస్వామి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో పోటీ తత్వం పెరుగుతుందని తెలియజేశారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఏలూరు గరిటారెడ్డి మా పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఉపాధ్యాయులు బాగా కృషి చేసి కోచింగ్ ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం జీవీ కృష్ణారెడ్డి, ఎస్.వేణు, వేణుగోపాల్ రెడ్డి, ప్రభు చరణ్ , సాయి, రవికుమార్, శ్రీనివాస్ అయ్యా, వీరాంజనేయులు, గోపి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ మోడల్ టెస్ట్ లో మంచి మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.జి.కాశీ శ్రీనాథ్ ఎంపీపీ ఎస్ తోకపల్లి జనరల్, టి.గీత శ్రీ, పిఎస్ కొత్తపల్లి, ఎంపీపీ ఎస్ దేవరాజు గట్టు, టి.దివ్య ఎంపీపీ కరోలా, డి.అఖిల్ గొబ్బూరు ఎస్సీ బీసీ, ఇ.బ్రాహ్మణి, గొబ్బురు జనరల్ డి.వర్షిత జనరల్, ఎం.వైష్ణవి, పిఎస్ కొత్తపల్లి ఎన్‌వై భార్గవి, గొబ్బూరు జనరల్ మొదటి పది స్థానాలు పొందారు. ఈ మోడల్ టెస్టులో 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## చింతగుంపల్లిలో పశు ఆరోగ్య శిబిరం

చిన్నగంజాం మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలోని చింతగుంపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు లింగ నిర్ధారణ వీర్యం ఉపయోగం, దాని ద్వారా ఆడ దూడల ఉత్పత్తి పెరుగుదల, తద్వారా పాల ఉత్పత్తి అభివృద్ధి చెంది పాడి పరిశ్రమ మరింత లాభదాయకంగా మారుతుందని వివరించారు.శిబిరంలో మొత్తం 62 పశువులకు వైద్య సేవలు, టీకాలు, ఔషధాలు అందించారు. పశువుల సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై కూడా రైతులకు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో చీరాల సహాయ సంచాలకులు డాక్టర్ సజ్జా చిట్టి బాబు, పశువైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ ఆశాతో పాటు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు



## ప్రధాన పంటలతో పాటు మిశ్రమ పంటలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు రైతులు ప్రధాన పంటతో పాటు ఆరు రకాల మిశ్రవు పంటల విత్తనాలు వేయాలని బాపట్ల జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సెన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన పంటలు అయినటువంటి మినుము, పెసర, వేరుశనగతో పాటు ఇతర మిశ్రమ పంటల విత్తనాలతో పాటు కలిపి వేయడం వల్ల రైతుకు అదనపు ఆదాయం రావడంతో పాటు జీవ వైవిధ్యం ఏర్పడి ప్రధాన పంట దిగుబడులు పెరిగుతాయని తెలియజేశారు.అనంతరం రైతులకు ప్రాజెక్ట్ మేనేజర్ మిశ్రమ పంటల సంచులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్,లక్ష్మీప్రసన్న,శ్రీవల్లి,మన్నెం సత్యనారాయణ, రైతులు ధర్మయ్య,శ్రీనివాసులు,మురళి,చలమయ్య తదితరులు పాల్గొన్నారు.



## యాజలిలో భారతీయ బాష ఉత్సవ్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి జడ్పి హైస్కూల్ లో భారతీయ బాష ఉత్సవ్ లో బాగంగా ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుభాషిని మాట్లాడుతూ భారతదేశం విభిన్న భాషల సంగమం అయినప్పటికీ ఒకే అర్థంను ఇచ్చే గొప్పదనం కలిగి ఉన్నదని భాషాపరమైన వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. సుబ్రహ్మణ్య భారతి జయంతి పురస్కరించుకొని భారతీయ విభిన్న భాషలలో విద్యార్థులు సామెతలు ,కవితలు, కథలు ,నాటికలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ లు మాదవీలత, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## 16న మండల పరిషత్ సమావేశం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఈ నెల 16 న 2 గంటలకు మండల పరిషత్ సమావేశం ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సమావేశంకు మండలంలోని 14 మంది ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్లు,మండల స్థాయి అధికా రులు అందరు పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు.

## తాహసీల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనెల 25వ తేదీన ఏసుక్రీస్తు పుట్టినరోజు క్రైస్తవ సోదరులు, సోదరీమణులు క్రిస్మస్ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు టిడిపి నాయకులు శివప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిజాంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పాపుల కొరకు ఏసుక్రీస్తు లోక రక్షకుడై జన్మించాడని ప్రభు మార్గంలో మనమంతా పయనించాలని క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండి పండగ జరుపుకోవాలని కోరుకుంటూ పత్యేక ప్రార్థనలు జరిపించి క్రిస్టమస్ కేకును కత్తిరించి పంపిణీ చేసి. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలో ఉన్న పేద వీఆర్ఏల కు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, టిడిపి నాయకులు ముస్లిం మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, నాయుడు నరసింహమూర్తి, కేసన మోహన్రావు, బాబురావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడాలి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలం పరిశీలకుడు, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు గురువారం యర్రగొండపాలెం పార్టీ కార్యాలయానికి విచ్చేయగా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పాపారావు రాగానే మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండల కన్వీనర్ పొట్ల గోవిందు, చిట్యాల వెంగల్ రెడ్డి, శనగ నారాయణరెడ్డి, పయ్యావుల ప్రసాద్, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, పాటకోటి రామిరెడ్డి, మేడికొండ అనిల్, సంజీవరెడ్డి, మంత్రు నాయక్ తదితరులు పూలదండలతో ఆయనను ఆహ్వానించారు. తరువాత కార్యాలయం ప్రాంగణంలో పాపారావును ప్రత్యేకంగా సన్మానిస్తూ నాయకులు తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రాంతీయ సమస్యలు, పార్టీ బలపరిచే చర్యలు, ముందున్న కార్యక్రమాలపై ఆయనతో విస్తృతంగా చర్చించారు.

## రైస్ మిల్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణం లోని రైస్ మిల్లు, కలవకూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ధర్మవరం సహకార సంఘం వద్ద గల గోదామును చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రైవేటు వ్యాపారాల నుండి కొనుగోలు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఉప్పలపాడు, వెంపరాల గ్రామాలకు చెందిన నలుగురు రైతుల నుంచి 15.67 టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. మండలంలో మొత్తం 2600 ఎకరాల్లో మాగాణి సాగు చేసినట్లు ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ వివరించారు. ప్రస్తుతం 600ఎకరాల్లో పంట కోతలు ప్రారంభించినట్లు చెప్పారు. మొదటి రకం ధాన్యం రూ.2,389లు, రెండోరానికి రూ.2,369లు ఇస్తున్నామన్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే రైతుల డబ్బులు వారి బ్యాంక్ ఖాతాకు జమ అవుతాయని చెప్పారు. ముందుగా కలవకూరు రోడ్డు లోని రైస్ మిల్లును ఆర్.డి.ఓ తనిఖీ చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి బిల్లులు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. తరచూ తనిఖీ చేయాలని ఏవో, తహసిల్దార్లకు సూచించారు.



## ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించిన శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా పశుసంవర్ధక శాఖ బాపట్ల జిల్లా అధికారి డాక్టర్ వేణుగోపాల్, పశు సమర్ధక శాఖ విజయవాడ జేడి (ఏ హెచ్) డాక్టర్ టీవీ సుధాకర్ హాజరై పశు సమర్ధక శాఖ రేపల్లె ఏడి బెల్లంకొండ నాంచారయ్య అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు పోషకులు పెయ్యి దూడల వీర్యంతో తమ గేదలను కట్టించుకోవాలని సూచించారు. అలాగే దూడల పోషణలో మెలుకువలను పాటించాలని పశు పోషకులకు సూచించారు. గ్రామంలో శ్రీ సత్య సాయి సమితి వారు ఉచితంగా పశు వైద్య సేవలు అందించడం పట్ల వారు ప్రత్యేక అభినందించారు. ఈ శిబిరంలో పశు వైద్యులు షేక్ కరిముల్లా, రంజిత్, ఎం. హేమ ప్రియ, సిబ్బంది పశు వైద్య సేవలు అందించారు. శ్రీ సత్య సేవా సమితి నుండి విశ్రాంతి పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పున్నయ్య శాస్త్రి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే శ్రీ సత్య సాయి సేవ సమితి వారు గ్రామంలో 100 జామ మొక్కలను గ్రామ ప్రజలకు అందించారు.

## జల సురక్షణ వాటర్ మాసంపై అవగాహన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సురక్షితమైన వాటర్ తాగితే ఎటువంటి రోగాలు వ్యాపించవని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జాన్ పాన్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఎన్ ఎన్ కండ్రిక గ్రామంలో జల సురక్ష వాటర్ మాసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులు ఒక్కసారి వాటర్ ట్యాంక్ ను కోరినేషన్ చేయించుకో వాలన్నారు. రక్షిత ట్యాంక్ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. తాగి నీరు స్వచ్ఛమైన నీరు తాగాలని మరోసారి గుర్తు చేశారు.

# ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ ప్రకటనపై హర్షం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల ఆర్టీసీ బస్టాండు నిర్మాణానికి అధికారిక ప్రకటన చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు దోర్నాల కూటమి నాయకులు బస్టాండ్ కోసం పోరాడిన నాయకులు ప్రజలు గురువారం పాలాభిషేకం చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి శ్రీశైలం వెళ్లే భక్తులకు ప్రధాన బస్టాండ్ లేకపోవడంతో యాత్రికులు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దోర్నాల బస్టాండ్ నేటికీ లేకపోవడం, స్థలం వివాదాల్లోఉండటం వంటి సమస్యలను అధిగమించి కలెక్టర్‌చే అధికారికంగా ఆర్టీసీ బస్టాండ్‌కు స్థలం కేటాయించినట్లు కలెక్టర్



ప్రకటన చేయడంతో దోర్నాల కూటమి నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి. ఎర్రగొండపాలెంటీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. దోర్నాల బస్టాండ్ నిర్మాణం కోసం పోరాడిన టిడిపి ఇంచార్జ్. గూడూరి.ఎరిక్షన్ బాబు ఎంతో కష్టపడి బస్టాండ్ నిర్మాణానికి కృషి చేసినందుకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి. జనసేన మండల పార్టీ అధ్యక్షులు కేతి. వెంకట మోహనమురళి, దొడ్డ శేషాద్రి, చంటి, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు పప్పుతి సుబ్బారావు, కొప్పుల సుబ్బారెడ్డి, తంగిరాల చెన్నారెడ్డి, బోళ్ల బాలకృష్ణారెడ్డి, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, కటికల దానం, రావి కింది నరసింహారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శారదాదేవి జన్మ తిథి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం రామకృష్ణ సేవా సమితిలో శ్రీ శారద దేవి 173 వ జన్మతిధి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హారతి ,సుప్రభాతం,దుర్గా సూక్తం, భజనలు,పూలతో అష్టోత్తర శతనామ బంతిపులతో పూజలు ,లలితా సహస్రనామ పారాయణం ,మంత్రపుష్పము కార్యక్రమాలు నిర్వహించారు. కర్లపాలెం పంచాయతీ పారిశుధ్య కార్మికులకు చీరెలను అందజేశారు.భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు,ట్రెజరర్ పెనుమెత్స బాపిరాజు,అరె.వెంకటేశ్వర్లు, జిడుగు వెంకటేశ్వర్లు ,మామిడాల సాంబశివరావు,తవ్వా స్వామి,బుల్లియ్య, తుసుగుంట్ల వెంకట సుబ్బారావు, పానుగంటి హరినాధాబాబు,పార్వతమ్మ, సత్యవతి, గాయత్రి,మణి ,లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గుంటి గంగమ్మ దేవస్థానానికి నూతన ఈఓ నియామకం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్దిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారి దేవస్థానం నూతన ఈవోగా నర్రా నారాయణ రెడ్డిని నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది దేవదాయ శాఖ ఉత్తర్వులు మేరకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవదాయశాఖ అధికారులు గ్రామ ప్రజలు, నాయకులు అభినందనలు తెలిపారు.

## అర్హులందరికీ ఇళ్ల స్థలాలు: తహసీల్దార్ వాసుదేవరావు




పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇనిమెర్ల ఎస్సీ,ఎస్టీ కాలనీలో తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు గురువారం పర్యటించారు. పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల వివరాలు, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వాసుదేవరావు మాట్లాడుతూ ఇళ్లులేని అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వెంటనే దరఖాస్తు చేయాలి అని సూచించారు. కాలనీలో పరిశుభ్రతపై కూడా దృష్టి సారించారు. ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యంగా జీవించగలం. ప్రతి కుటుంబం పరిశుభ్రతపై శ్రద్ధ పెట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు, వీఆర్వో కుమార్ పాల్గొన్నారు.

## బిఎం డిగ్రీ కాలేజ్‌లో రక్తదాన శిబిరం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురం బ్లడ్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం దోర్నాలలోని బట్టు విద్యాసంస్థలు బిఎం డిగ్రీ కాలేజ్. నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాలామంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేయుట ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు అని కళాశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి తెలిపారు. అలాగే రక్తం దానం చేయుటకు యువత ముందుకు రావాలి అని సూపరెండెంట్ రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.పవన్ కుమార్ రెడ్డి, బెంజిమెన్, ఎస్.కే.యం. బాషా, హాస్పిటల్ సిబ్బంది పి.హబీబ్ ఖాన్, సి. హెచ్.ఓ ఎస్.చలపతిరావు, డాక్టర్. బి.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## బాలినేనికి మారం జన్మదిన శుభాకాంక్షలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: హైదరాబాదులో మాజీ మంత్రి జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి కలిసి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, బెల్లంకొండవారి పాలెం సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శ గ్రామాల నిర్మాణం లక్ష్యం: ఏపిఎం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామా ల్లో వెలుగు సిబ్బంది గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులతో ఆదర్శగ్రా మాలుగా తీర్చి దిద్దడానికి అవసరమైన మౌళికవసతులు కల్పనకు విఓఏలు ద్వాక్రా సంఘాల ప్రతి నిధులు లక్ష్యం గా కృషిచేయాలని వెలుగు ఏపియం యం. లక్ష్మీనారాయణ అన్నా రు. గురువారం విజన్ బిల్డింగ్ కార్యక్ర మంలో భాగ ంగా మూడవరోజు ఆరోగ్యం, విద్య, పచ్చదనం, పారిశుద్ధ్యం, వ్యవసాయ రంగం, రవాణా, రహదారుల శుభ్రత, నీటివనరుల కల్పన ఇతర వసతులు గురించి ప్రణాళికలు తయారు చేసు కుని రాబోవు ఐదు సంవత్స రాల లో గ్రామాల లో అన్ని వసతులు కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిది ద్దాలని ఏపియం సూచిం చారు. ఈసం దర్భంగా ఆదర్శగ్రామాలకు అవస రమైన వస తులు గురించి ప్రదర్శనగా వివరించి విఓఏలు, పొదుపు మహిళలు ఆదర్శ గ్రామాల లక్ష్యానికి అనుగుణంగా కృషిచేయాలని అన్నా రు. కార్యక్ర మంలో ఏపియం లక్ష్మీనారాయణ, వెలుగు సీసీలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, విఓఏలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



## సొంత నిధులతో కల్వర్టు స్లాబు వేసిన సంషూర్

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విరువూరు రోడ్డు వాటర్ ట్యాంక్ రోడ్డుకు సొంత నిధులతో కల్వర్టు స్లాబు వేసిన టిడిపి నాయకుడు షేక్ సంషూర్ సేవాభావాన్ని స్థానిక నాయకులు అభినందించారు. ప్రజా అవసరాన్ని ముందుగానే గుర్తించి రాకపోకల ఇబ్బందులను తొలగించేందుకు తన ఖర్చుతోనే నిర్మాణ పనులు చేపట్టడం ప్రశంసనీయమని పలువురు తెలిపారు. విరువూరు రోడ్డు వాటర్ ట్యాంక్ రోడ్డుకు గురువారం నిర్వహించిన స్లాబు వేసే పనుల్లో పంచాయతీ కార్యదర్శి జి. అరవింద రెడ్డి, వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పందిటి హరీష్,ఇత్రి కోటిరెడ్డి, రుసుం రఫి, తడికమల్ల సుబ్బారావు, కుటాగుండ్ల నాయబ్ రసూల్, కోడిగుంపల నాయబ్ రసూల్, మోబిన మోలాలి, షేక్.చిన్న హాజీ, షేక్.అఖిల్, బత్తుల సత్యనారాయణ,పఠాన్ ఖజావలి తదితరులు పాల్గొన్నారు.



## ఇన్సూరెన్స్ క్లెయిమ్ రూ.20 లక్షలు అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ కస్టమర్ బి.పద్మ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలది తీసుకున్నారు. దురదృష్టవశాత్తు బైక్ ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందగా కస్టమర్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను వారి సోదరుడు గిద్దలూరుకు చెందిన సంధ్యాల చంద్రశేఖర్‌కి 20 లక్షలు కందుకూరు రీజనల్ మేనేజర్ అప్పలరాజు, చీఫ్ మేనేజర్ జక్కుల సుధాకర్, సిబ్బంది అందచేశారు. రీజనల్ మేనేజర్ అప్పలరాజు మాట్లాడుతూ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ ద్వారా కస్టమర్లకు ఎంతో మేలు జరుగుతుందని ప్రతి ఒక్క కస్టమర్ 2వేల రూపాయలతో 40లక్షల యాక్సిడెంట్ కవరేజ్ ఉంటుందని అలాగే వెయ్యి రూపాయలకు 20లక్షల కవరేజ్ ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్టమర్లకు తెలిపారు.

## ఘనంగా మండల పాస్టర్స్ సెమీక్రిస్మస్ వేడుకలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పాస్టర్స్ ఫెయిత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల పాస్టర్స్ అధ్యక్షుడు రెవరెండ్ రావూరి ఆనందరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక పాస్టర్లు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముఖ్య ప్రసంగీకులుగా హాజరైన మార్కాపురం పట్టణానికి చెందిన రెవరెండ్ సందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్ సెమీ క్రిస్మస్ భావం, క్రిస్మస్ ఆధ్యాత్మిక ప్రాముఖ్యతపై స్పష్టతనిచ్చారు. యేసు క్రీస్తు మానవరూపంలో జన్మించిన విధానం ఆయన పుట్టుకకు సంబంధించిన బైబిల్ ప్రవచనాలను వివరించి సేవకులలో ఆత్మీయత నింపారు. వాక్య ప్రసంగం అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మండలంలోని దైవ సేవకులకు నూతన బట్టలను బహుకరించారు. చిరగా రెవరెండ్ రావూరి ఆనందరావు ముగింపు సందేశం అందించారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తహసీల్దార్ తనిఖీ



కొండపి, మేజర్‌న్యూస్: స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలను గురువారం కొండేపి తహసిల్దార్ శీలం శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం సమయంలో ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు విద్యార్థులకు వంట చేసేటు వంటి వంటశాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. భోజనం నాణ్యత పెంచాలని లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## సూర్యలంకలో ఆక్రమణలు తొలగింపు



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వదేశీ దర్శన్ కార్యక్రమం ద్వారా 100 కోట్ల రూపాయల తో సూర్య లంకలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలుగా అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించి, నివాసం ఉంటున్న బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయు నిమిత్తం గురువారం బాపట్ల ఆర్డీవో గ్లోరియా, తాసిల్దార్ షలీమా ఆధ్వర్యంలో స్థల సేకరణ, మార్కింగ్ పనులు వేగంగా పర్యవేక్షించారు. బాపట్ల జిల్లా డిపివో కే.ఎల్.ప్రభాకరరావు, తహశీల్దార్ షలీమా, మెరైన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 13న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి 13న ఒంగోలు రానున్నట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు స్థానిక కార్యక్రమాలలో పాల్గొం టారు. 11.30 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 6 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ముప్పవరపు సుచిత్రా వీరయ్యచౌదరి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి నియమితులైయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ల జాబితాలో సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన స్వర్గీయ ముప్పవరపు వీరయ్యచౌదరి సతీమణి సుచిత్ర వీరయ్య చౌదరికి అవకాశం కల్పించారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబం వెనలేని కృషి చేసింది. ఆయన మరణాంతరం పార్టీ అధిష్ఠానం ఆయా కుటుంబానికి ప్రాధాన్యత ఇస్తూ వీరయ్య చౌదరి సతీమణి సుచిత్రకు ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నామినేటెడ్ పదవిని నియమించారు. దీంతో ఆయా నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా నియమితులైన సుచిత్ర వీరయ్య చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## నిర్ణీత గడువులో పనుల నివేదికలు అందజేయాలి

### డ్వామా పిడి జోసఫ్‌కుమార్ అధికారులకు ఆదేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిర్ణీత గడువులో పనులకు సంబంధించిన నివేదికలను అందజేయా లని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.జోసెఫ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం డవలప్‌మెంట్ ఆఫ్ హౌసింగ్ కాలనీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 592 పనుల్లో 284 పనుల వెరిఫికేషన్ పూర్తి కాగా, వాటిలో 187 పనులకు సంబంధించిన నివేదికలు సమర్పించబడ్డాయి. వెరిఫికేషన్ పూర్తి అయిన మిగిలిన పనులకు సంబంధించిన నివేదికలను రాబోయే సోమవారం నాటికి తప్పనిసరిగా సమర్పించాలని పిడి జోషఫ్ ఆదేశించారు. అలాగే మిగిలిన 308 పనులను ఈ నెల 20వ తేదీ లోపు వెరిఫికేషన్ పూర్తి చేసి వాటికి సంబంధించిన నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసరావు, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ టి. బంగారు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# 16 నుంచి శ్రీ హరిహర క్షేత్రంలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు

### పోస్టర్ ఆవిష్కరించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు



ఈ నెల 16 నుంచి జనవరి 14 వ తేదీ వరకు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరగనున్న ధనుర్మాస వేడుకల పోస్టర్‌ను మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు బుధవారం ఒంగోలులోని నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టి.వెంకట హరికుమారాచా ర్యులు మాట్లాడుతూ మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 16న మధ్యాహ్నం 1.23 ధనుస్సు సంక్రమణంలో ధనుర్మాస వేడుకలు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభం అవుతాయని, జన వరి 14 శ్రీ గోదాదేవి సహిత శ్రీ రంగనాథస్వామి తిరు కల్యాణం, జనవరి 25వ తేదీ 16 రోజుల పండుగతో ధనుర్మాస వేడుకలు ముగిస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. స్వామి వారికి ప్రతి నిత్యం తిరుప్పావై, ఆరాధన, అభిషేకాలు, అలంక రణ, తులసీదళాల అర్చన, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, ప్రవచనాలు వుంటా యని తెలిపారు. డిసెంబర్ 19న సామూహిక కుంకుమార్చన, 23వ తేదీ శ్రీ లక్ష్మీ సహిత మహా సుదర్శన హోమం, 25వ తేదీ తిరుప్పావడ సేవ, 27వ తేదీ సామూహిక తులసి దళార్చన, డిసెంబర్ 30వ తేదీ వైకుంఠ ఏకాదశి,సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతం, జనవరి 1వ తేదీ సామూహిక విశేష పుష్పార్చన, జనవరి 3వ తేదీ గోదాదేవి అమ్మ వారికి సారె సమర్పణ, 8వ తేదీ గోపూజ, దీపోత్సవం, 11వ తేదీ గంగాళో త్సవం, 13వ తేదీ తిరుమంజన సేవ, 14వ తేదీ గోదాదేవి సహిత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం, 25వ తేదీ పదహారు రోజుల పం డగ ఉభయ దాతల సహకారంతో అత్యంత వైభవంగా జరుగునని అర్చకులు తెలిపారు. శిద్దా వెంకటే శ్వర్లు (శ్రీమతి శిద్దా వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల కు తీర్థప్రసాదాలు, వాహన సౌక ర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ హరిహర క్షేత్రంలో జరిగే ధనుర్మాస వ్రత మహోత్సవంలో భక్తులు పాల్గొని శ్రీ రంగనాథ స్వామి ఆశీస్సులు పొంది స్వామి వారి కృపాకటాక్షాలు పొందగలరని కోరుతున్నట్లు కోరారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు పాల్గొన్నారు.





# డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత





**మొదటి పేజీ తరువాయి** రోడ్ల ఏర్పాటును తాత్కాలికంగా చేపట్టడం లేదన్నారు. పైప్‌లైన్ ఏర్పాటు అయిన తరువాత నగరంలోని అన్నీ ప్రాంతాల్లో సిమెంటురోడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంగోలు నగరంలో సుమారు రూ.120కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పారు. రూ.700కోట్లతో నగరంలోని పలు చోట్ల రోడ్ల విస్తరణ చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించారు. ఆపనులు కూడా ప్రాధాన్యత క్రమంలో చేపడతామని చెప్పారు. ముందు కాల్వలు, తరువాత రోడ్లు, ఆ తరువాత అన్నీ ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

### పట్టాల్లో పేర్లు మార్పు చేస్తాం

నగరంలోని పలు కాలనీల్లో ఇళ్ల పట్టాలు కొనుగోలు చేసి నివాసం ఉంటున్న వారి పేరు మీద ఇంటి పట్టాలు మార్పు చేసి ఆ స్థలం మీద వారికి పూర్తి హక్కు వచ్చేలా చేస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హామీ ఇచ్చారు. గతంలో ఒకసారి ఈపని చేశామని, మరోసారి త్వరలోనే ఇళ్ల పట్టాలలో పేర్లు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పలు కాలనీలలో ఒకే ఇంటికి నాలుగైదు పట్టాలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిమీద పలు కాలనీలలో విచారణ చేయించామని చెప్పారు. ఇప్పటికే నాలుగైదు కాలనీలలో విచారణ పూర్తి అయ్యిందన్నారు. ఇంకో రెండు, మూడు కాలనీలలో విచారణ చేయాల్సి ఉందన్నారు. విచారణ అనంతరం ఎవరైతే ఒరిజినల్‌గా ఇంటిలో నివాసం ఉంటున్నారో వారికే పట్టా ఇచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలలో నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఏసయ్య, పులువురు కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఇందిరమ్మ కాలనీలో స్థానిక ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యేకు నివేదించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.





## భారతదేశ యాదవ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశానికి ఏపి లీగల్ సెల్ అధ్యక్షులు జాజుల శ్రీను యాదవ్ అధ్యక్షత వహించారు. సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో జరిగే దక్షిణ భారత దేశ యాదవ సమ్మేళనంను జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా మార్కాపురం జిల్లాకు కాటమరాజు జిల్లాగా మార్చాలని ప్రభుత్వానికి వినతిని అందజేస్తామని తెలిపారు. ఈ క్యాక్రమంలో కుట్టుబోయిన కోటి యాదవ్, పాళం వెంకటేశ్వర్లు, తుమ్మకూరి దొర, సాయి, బొట్ల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఈవో రేణుకకు కిరణ్‌కుమార్‌రెడ్డి బృందం అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన సి.వి.రేణుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. గురువారం బాధ్యతలు అనంతరం నూతన డిఈవోను సంఘ నేతలతో కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్లు, రమణారావు ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత మానస, ఒంగోలు తాలూకా కార్యదర్శి శ్రీదేవి, ప్రసన్న, సుమతి, సుజాత, కె. శ్రీనివాసులు, సందీప్, చంచారావు, ఈ శ్రీనివాసరావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం సామాజిక స్ఫూర్తిలో భాగమని ఏపీటీఎఫ్ బాపట్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి సోషలిజం అన్నారు.ఏపీటీఎఫ్,వాకర్స్ క్లబ్ రేపల్లె వారి సంయుక్త సౌజన్యంతో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ రేపల్లె విద్యార్థులకు వ్యాయామ దుస్తులను ఏబిఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ లో ఉన్న వ్యాయామశాల నందు అందచేశారు. ఈ సందర్భంగా పిడి సోషలిజం మాట్లాడుతూ సమాజ సహకారం లేకుండా ఎవరూ అభ్యుదయ మార్గంలో నడవలేరని,భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దుటలో ఏపీటీఎఫ్ వాకర్స్ క్లబ్ సహకారం అభినందనీయమని అన్నారు. పిల్లలకు విశిష్టమైన వ్యాయామశిక్షణ అందిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనరసింహను అభినందించారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వాకర్స్ క్లబ్ చాలా కాలంగా పనిచేస్తుందని ఈ కార్యక్రమం వల్ల వాకర్స్ క్లబ్ కూడా మరింత చురుకైన పాత్ర పోషించే అవకాశం లభించిందని, ఏపీటీఎఫ్ తీసుకున్న ఈ కార్యక్రమం పట్ల నాయకులను అభినందించారు. ఈ ఆట స్థలంలో పూర్వమే అనేక మొక్కలను కూడా వాకాస్ క్లబ్ నాటిందని అవి ఈనాడు పెరిగి పెద్దవై నీడనిస్తున్నాయని తెలియజేస్తూ పిల్లలకు బలవర్ధక పోషకాహారం తీసుకోవాలని ఆరోగ్య నియమాలు పాటించాలని, మంచి విద్యను పొందాలని కోరారు. కోరగానే పిల్లల అవసరాలు తీరుస్తున్న ఏపీటీఎఫ్ నాయకులకు, వాకర్స్ క్లబ్ కు ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనరసింహ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రేపల్లె కార్యాలయం మేనేజర్ ఎం. హరిప్రసాద్, పెన్షనర్ల సంఘం నాయకులు జొన్నలగడ్డ సుబ్బారావు,ప్రిన్సిపల్ కె. ప్రసాద్ ,వైస్ .ప్రిన్సిపల్ జయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ తేలప్రోలు శ్రీనివాసరావు, వై సురేష్, దోవా రవి, కైలాసపతి,జిపిఎస్వి ప్రసాద రావు, మంచాల శరశ్చంద్ర, కైలాసపతి,వెంకట్రావు, కొక్కిలిగడ్డ నరేష్,నాయుడు నాగమల్లేశ్వరరావు, వెంకట రమణ,వాకా రాధాకృష్ణమూర్తి తదితర దాతలు వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## సెయింట్ ఆన్స్ కాలేజీలో 21 రోజుల వర్క్‌షాప్

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై 21 రోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ఈనెల 11 నుండి జనవరి 6 వరకు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని కార్యదర్శి వి. రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎల్. లక్ష్మణరావు ప్రారంభించారు. ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ కార్పొరేషన్ సహకారంతో జరుగుతున్న ఈ వర్క్‌షాప్‌ను పి. అన్వేష్ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్‌బాబు, విభాగాధిపతి డా. ఇమ్మానుయేల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 25వ సిల్వర్ జూబ్లీ సెమీ క్రిస్మస్ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక భారత్ పెట్రోల్ బంకు దగ్గర ఉన్న క్రీస్తు సంఘం బిల్డింగ్ ఆవరణంలో ఈ నెల 15 సోమవారం సాయంత్రం ఎర్రగొండపాలెం పట్టణంలో ఎన్జీవో కాలనీ నందు జరుగుతున్న 25వ సిల్వర్ జూబ్లీ సెమీ క్రిస్మస్ వేడుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ క్రిస్మస్ వేడుకలు ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగును. ఈ కార్యక్రమంనకు సంబంధించిన వాల్ పోస్టర్లు దోర్నాల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చాట్ల గంగయ్య, దోర్నాల మండల క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుకు సింగ ఏసు దానం, దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పూర్ణ కంటి జేమ్స్, ఏఐ సీసీ ప్రెసిడెంట్ యలకపాటి ప్రేమన్న, మండల యూని యన్ జాయింట్ సెక్రెటరీ యలకపాటి రంజిత్ రాజు, క్రీస్తు సంఘం డైరెక్టర్ సింగ రాజేష్, చట్లరాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

## అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: అఖిలభారత మహాసభలు ఈనెల 30వ తేదీ నుండి 2026 జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నం నగరం నందు జరుగుతు న్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కె. యం. రఫీ తెలియచేశారు. దోర్నాల మండలం కేంద్రంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత మహాసభల కు దేశవ్యాప్తంగా రాష్ట్రాలలో కాకలు తీరిన కార్మిక నాయకులు, దేశ విదేశాల నుంచి కార్మిక పోరాటల యోధులు మహాసభల్లో పాల్గొంటున్నారని, మహాసభల సందర్భంగా జనవరి 4వ తేదీన విశాఖ నగరం ఆర్కే బీచ్ నందు భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 4న విశాఖ నగరం ఆర్కే బీచ్ నందు జరుగు బహిరంగ సభకు కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె ముంతాజ్, భారతి, వెంకట రత్నం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయి ఆటల పోటీలు

వేటపాలెం మేజర్‌న్యూస్: ఈనెల 13, 14 తేదీలలో చీరాల డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు ఇంకొల్లు మరియు పమిడిపాడు జిల్లాపరిషత్ హైస్కూళ్ళలో నిర్వహించనున్నట్లు డివిజన్ క్రీడా కోఆర్డినేటర్ కర్ణ. నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ లో బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కె. ప్రతిమ, చీరాల డివిజన్ కోఆర్డినేటర్ కె. నాగేశ్వరరావు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాలకృష్ణ మరియు 13 మండలాల క్రీడా కోఆర్డినేటర్ లు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పమిడిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో క్రికెట్ పోటీలు, ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్లో మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రేషన్ బియ్యం రవాణా పట్టివేత

వేటపాలెం మేజర్ న్యూస్: వేటపాలెం మండల పరిధిలో అక్రమంగా రేషన్ బియ్యం రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు బుధవారం రాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న ఒక వ్యానును ఆపి తనిఖీ చేయగా, అందులో భారీగా రేషన్ బియ్యం బస్తాలు తరలిస్తున్నట్లు గుర్తించారు. డ్రైవర్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వ్యానులో సుమారు 30 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసింది. వాహనాన్ని స్టేషన్‌కు తరలించి బియ్యం బస్తాల సరైన లెక్క తేల్చేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.అక్రమ రవాణా వెనుక ఉన్న ముఠా వివరాలు వెలికితీయడానికి దర్యాప్తు కొనసాగుతోందని వేటపాలెం పోలీసులు తెలిపారు.

## ప్రమాదం ఉందని సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

- **ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్**



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: కర్నూలు శ్రీశైలం ప్రధాన రహదారి, నిత్యం వేల సంఖ్యలో వాహన ప్రయాణాలు, ఏమరు పాటుగా ఉంటే పెద్ద ప్రమాదము సంభవించే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి వి.సుదర్శన్ గురువారం ఆర్ అండ్ బి డి.ఇ.ఇ. కె.గణేష్ కుమార్‌ను కలిసి ప్రమాద తీవ్రతని వివరించి ప్రమాదం జరుగు రోడ్డు వద్ద స్వయంగా చూపించి ప్రమాదాలు జరగకుండా ముందుగా వెంటనే రెండు వైపులా చూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రం లోని ఎస్.కొత్తపల్లి చెరువు కట్ట మూలమలుపు వద్ద గతంలో నాణ్యత లేకుండా తాత్కాలికంగా వేసిన రోడ్డు 30 నుండి 40 అడుగుల పొడవుతో రెండు అడుగుల లోతుతో పెద్ద చీలిక ఏర్పడింది. ఒంగోలు - కర్నూలు, శ్రీశైలం ప్రధాన రోడ్డుతో పాటు నిత్యం వందల సంఖ్యలో తిరిగే ఇసుక, కంకర, సిమెంటు, ఇనుము, లోడు టిప్పర్లు, అతివేగంతో ప్రయాణించే ట్రావెల్ బస్సులు, ఇతర వాహనాలతో పాటు ప్రయాణికుల వాహనాలు కూడా పగలు, రాత్రుల వేళల్లో తిరిగే ప్రధాన రహదారి కనుక వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని మార్కాపు రం ఆర్ అండ్ బి డి.ఇ.ఇ. కె.గణేష్ కుమార్ సమీపంలో రోడ్డు ప్యాచీల వర్కులు చేపిస్తుండగా ఆయనను కలిసిన సుదర్శన్ కోరారు. సమీపం లోని రోడ్డు ప్రమాద తీవ్రతను వివరించగా అక్కడ నుండి వచ్చి స్వయంగా చూసి ప్రమాద తీవ్రతను అంచనా వేసి సానుకూలంగా స్పందిం చిన డి.ఇ.ఇ. కె.గణేష్ కుమార్ వెంటనే రోడ్డు నిర్మాణం కూడా చేపడుతామని, అప్పటివరకు ప్రమాద సూచికలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.



## వేలమూరిపాడు రోడ్డులో చిల్లచట్ల తొలగింపు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని బట్టిబడి నుంచి వేలమూరిపాడు రోడ్డులో చిల్లచెట్లు తొలగింపుకు గురువారం చర్యలు చేపట్టారు. వేలమూరిపాడు నుంచి బట్టిబడికి వచే దారిలో స్కూల్ పిల్లలు మరియు పొలాలకు వెళ్ళే రైతులకు ఇబ్బందికరంగా చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని ఇటీవల మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే స్పందించిన విద్యుత్ శాఖా మంత్రి మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఆ మేరకు మున్సిపల్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన ప్రోక్లైన్ తో చెట్లు తొలగించటం జరిగింది. అడిగిన వెంటనే తమ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు మున్సిపల్ అధికారులకు కాలనీ వాసులు, రైతులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ రోడ్డును భవిష్యతు అవసరాలకు అనుగుణంగా సిమెంటు రోడ్డు వేయవలసిందిగా వారు కోరారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో... పర్యావరణ ప్రేమికులు మాజీ రోటరీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు వివాహ దినోత్సవ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ కాకాని పాలెం నందు విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, ఎలక్యూషన్ పోటీలు పెట్టి బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంనకు జడ్పిహెచ్ఎస్ హెచ్‌ఎం ఎన్ సి హెచ్ గురవయ్య అధ్యక్షత వహించడమైనది. "తల్లిదండ్రుల పట్ల విద్యార్థుల బాధ్యత" వ్యాసరచన పోటీ,, మరియు పర్యావరణ పరిరక్షణలో జీవనది గుండ్లకమ్మ లాంటి నదులపట్ల ప్రజల బాధ్యత,,, వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం గురవయ్య మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధగా ఉంటూ వారి కుటుంబంలో తల్లిదండ్రుల పట్ల వారి పనులలో చేదోడువాదోడుగా ఉంటూ కష్ట సుఖాలను తెలుసుకొని తల్లిదండ్రులను గౌరవించాలని, ఆ విధంగా ముందుకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు సమాజంలో గౌరవించబడతారని అన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన పూర్ణచంద్రరావు, హెచ్‌ఎం గురవయ్య, పర్యావరణ ప్రేమికులు మన్నం త్రిమూర్తులు, ఎస్ కే అంజద్ భాష, పిడి విష్ణు, డి నాగేశ్వరరావు, ఏఎస్ సీతారామాంజనేయులు, ఎం కామేశ్వర శర్మ, ఎన్ వాణి, ఎస్ అనురాధ, లక్ష్మి, ప్రభావతి, ఏడుకొండలు సునోత్ కుమార్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను పరిశీలించిన డిప్యూటీ ఎంపిడివో



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మద్దులూరులో గురువారం డిప్యూటీ ఎంపీడీవో యు. అరుణ్ కుమారి, స్థానిక బీసీ హాస్టల్, రెండవ అంగన్‌వాని కేంద్రం భవనాలను, ఎస్ఎస్ ట్యాంకులు, సిపిడ బ్ల్యూఎస్. వాటర్ స్కీముల క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, మద్దులూరు గ్రామ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# వివాదాస్పదంగా ముగిసిన సర్వసభ్య సమావేశం





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత కుమారి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వివాదాస్పదంగా ముగిసింది.ఎంపీపీ వెంకట లలిత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఎస్ వెంకట రమణ మాట్లాడుతూ ఎంపీటీసీలు ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు వర్క్ ఆర్డర్లు ఇస్తున్నారని, సమాంతర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల పరిషత్ నిధులు లేవని చెప్పినప్పటికి,ఒక ఎంపీటీసీ పలు పనులపై పదే పదే ఎంపిడిఓ దృష్టికి తీసుకురాకుండానే కార్యాలయ ఏ వో ద్వారా పనులపై అర్జీలు అందిస్తూ పనులు చేసేందుకు చూస్తున్నారని,ఒక ఎంపీడీవో గా ఇది సహించేది లేదని అన్నారు.తన దృష్టికి తీసుకురాకుండా ఎటువంటి వర్క్లకు అనుమతులు ఇవ్వడం జరగదని,ఒకే ఎంపీటిసి ఎన్ని వర్క్లు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల నిధులు రూ 75 లక్షల పైగా మురిగిపోయాయని,ఆ సమయంలో ఎటువంటి వర్కులు చేయడానికి ముందు రాలేకపో యారని,ఇప్పుడు నిధులు లేకపోయినా పనులు చేస్తామంటూ రావడం ఎంత వరకు సబబని,నిధులు లేని సమయంలో ఎటువంటి పనులు తాను కేటాయించనని స్పష్టంగా తెలియజేశారు.మండల పరిషత్ ఉపాధ్యక్షులు కౌతరపు పిచియ్యశాస్త్రి ఈ విషయంపై మాట్లాడుతూ ముందుగానే తమ దృష్టికి తీసుకు వచ్చిన తర్వాతనే వర్క్ ఆర్డర్ల గురించి పెట్టడం జరిగిందని,మీ సంతకాలు లేకుండా మాకు ఎలా ఆర్డర్లు వస్తాయని ఎదురు ప్రశ్నించారు. కొందరు మహిళలు ఎంపీటీసీలుగా ఉండటం చేత వారికి పనులపై అంతగా అవగాహన లేకపోవడం వల్ల మాత్రమే నా పరిధిలో ఉన్నటువంటి వర్కులపై నేను ప్రపోజ్ చేయడం జరిగిందని,అది వెనుకబడిన వర్గాలకు సంబంధించిన ఏరియాలో పనులపై సుమారు రూ 6 లక్షల పైచిలుకు మాత్రమే ఎస్టిమేషన్స్ వేయడం జరిగిందని తెలిపారు.అయినా తన దృష్టికి తీసుకురాకుండా కార్యాల సిబ్బందికి తెలియ చేస్తూ అనుమతులు పొందడం ఏమిటని ఎంపీడీవో నిలదీశారు.ఒకే ఎంపీటీసీ ఎన్ని వర్కులు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నిధులు లేకుండా ఎటువంటి అనుమతులు ఇవ్వడం జరగదని మాట్లాడుతుండగా నిధులు వచ్చినప్పుడే ఇవ్వాలని దానికి ఇష్టపడే మేము వర్కులు చేస్తామంటూ పిచ్చియ్య శాస్త్రి మాట్లాడడం తో ఎంపీడీవో అసహనానికి గురయ్యారు.ఏది ఏమైనా మండలంలో నిధులు లేనప్పుడు నేను ఎటువంటి అనుమతులు ఇవ్వడం జరగదని ఆమె పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు ముప్పై నిమిషాలకు ప్రారం భమైన సర్వసభ్య సమావేశం తొలుత ప్రశాంతంగా సాగింది.సమావేశంలో అధికారులం దరూ వారి వారి పరిధిలో జరిగినటువంటి కార్యక్రమాలపై వివరణ ఇచ్చారు.దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్ర టంలో అందిస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ గురించి సూపర్ వైజర్ సంపూర్ణ వివరించారు.బాల్య వివాహాలు అడ్డుకోవడం లో అంగవాడీలకు కొన్ని ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్నదని, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయం లో ముందుగా నే గుర్తించి అరికట్టేందుకు సహకరించాలని కోరారు.వ్యవశాఖ అసిస్టెంట్ ఏ ఓ లక్ష్మీ ప్రసన్న కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి తక్కువ సమయంలో రైతులకు డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే పలు శాఖల అధికారులు మాట్లాడారు.చివరిగా ఎంపీడీవో రమణ తనకు తెలియకుండా మండలం లో జరుగుతున్న వర్కుల గురించి ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు.పల్లికోన ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు మాట్లాడుతూ మండలంలోని పలు ప్రాంతాలలో వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపించాలన్న ప్రభుత్వ ఉత్తర్వులను కొంతమంది సౌకర్ల డీలర్లు పాటించటం లేదని దీనిపై పరిశీలించి చర్యలు చేపట్టాలని సభలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ అనగాని శాంత లక్ష్మిని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఉపాధ్యక్షురాలు మల్లోలు ఉషా రాణి,ఎంపీటీసీలు కౌతరపు పద్మావతి,ఏ పీ ఎం శ్రీమన్నారాయణ, ఎక్సైజ్ శాఖ అధికారి మాణిక్యరావు,హార్టికల్చరల్ ఏపీవో శివపార్వతి, కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ స్టేట్ సెక్రెటరీగా డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్



మార్కాపురం, మేజర్న్యూస్: రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ నియమితుల య్యారు.ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కమిటీ నుండి ఆయనకు అధికారికంగా గురువారం ఉత్తర్వులు అందాయి. ఈయన గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఏపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా కొద్దికాలం బాధ్యతలను నిర్వర్తించారు. అలాగే 2014 - 2024 మధ్య కాలంలో పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా కూడా పనిచేశారు. 2014, 2019,2024 సంవత్సరాలలో జరిగిన శాసన సభ,లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రత్యేకంగా మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. ఈయన పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో కొనసాగుతూ చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శాయ శక్తుల కృషి చేస్తూ వస్తున్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం అకుంఠిత దీక్షతో పాడుపడుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిమానాన్ని చూరగొంటున్నారు. అలీబెగ్ సామాజిక దృక్పథంతో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం లో ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ా ర్టీ స్టేట్ సెక్రెటరీ గా నియమితులైన సందర్భంగా డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ కు నియోజక వర్గ పార్టీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పార్టీ స్టేట్ సెక్రటరీ కెవి రమణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్, వైసిపి ఇంటలెక్చువల్ విభాగం రాష్ట్ర సెక్రెటరీ మేడా బద్రీనాథ్, పార్టీ రాష్ట్ర నాయకులు వైవి వెంకటేశ్వర రావు, పొదిలి పట్టణ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, పార్టీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మక్బూల్ భాష తో పాటు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.



## అర్హులైన వారినిపిఎంఎంవివైలో నమోదు చేయాలి

కనిగిరి, మేజర్న్యూస్: కనిగిరి ప్రాజెక్టు సమావేశం గురువారం స్థానిక కనిగిరి ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో జరిగింది. కనిగిరి, పామూరు, పిసీ పల్లి మండలాల అంగన్వాడి కార్యకర్తలు హాజరైన ఈ సమావేశంలో సిడిపిఓ పి.సరోజినీ మాట్లాడుతూ పిల్లల బరువులు గురించి,ప్రధానమంత్రి మాతృ వందన యోజన నందు అర్హులైన లబ్ధిదారులను ఆన్లైన్ నందు నమోదు చేసినట్లయితే వారికి ప్రభుత్వం వారి నుంచి అర్హతను బట్టి 5000 , 6000 నగదు విడుదలవుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త వారి కేంద్రం పరిధిలో పిల్లలకు బరువుల విషయంలో, పీఎంఎంవీవై రిజిస్ట్రేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. సూపర్వైజర్లు కోఆర్డినేటర మాట్లాడుతూ పీఎంఎంవీవై లాగిన్ నందు డ్యూ లిస్టులో ఉన్నవి వెంబటే పూర్తి చేయాలని, రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ఎన్పీసీఐలో ఉంచరాదని తెలియజేశారు.

## ఇరుముడి కార్యక్రమంలో రాజారెడ్డి



హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల గ్రామానికి చెందిన టి.రాజా రెడ్డి(రాయల్స్ ఆఫ్ రాయలసీమ క్రికెట్ జట్టు సహ యజమాని) చీమకుర్తి శివాలయంలో అయ్యప్ప మాల దీక్ష ఇరుముడి కట్టుకొనే కార్యక్రమంలో బూచేపల్లి వెంకాయమ్మ, జడ్పీ చైర్ పర్సన్ - ప్రకాశం జిల్లా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి రిలాస రెడ్డి అయ్యప్ప స్వామి వారి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిటిఎ జోనల్ ఆఫీస్ ప్రారంభం




కనిగిరి, మేజర్న్యూస్: పట్టణంలోని వాసవీ కాంప్లెక్స్లో బిటిఎ జోనల్ ఆఫీస్ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెడబలిమి ముసలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్కిపోగు ఆంథోనీ, జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డి.శివకాశయ్య, చిన వెంగయ్య, జిల్లా, మండల నాయకులు పాపబత్తిన నాగేశ్వరరావు, ఎన్వి జయరావు, పందిటి కొండ చెన్నయ్య ,సెల్వకుమార్, అర్ముళ్ల రాజారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు జీడి మామిడి కేంద్రం సందర్శన

సిఎస్పురం, మేజర్న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా గురువారం బాపట్ల జీడిమామిడి పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జీడిమామిడి మొక్కలు పెంపుదల గురించి అదేవిధంగా పరిశోధనల గురించి జీడిమామిడి పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.ఉమా మహేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా స్థానిక నర్సరీని సందర్శించి పూలమొక్కలు, కూరగాయల సాగు ఇతర ఉద్యాన పంటల మొక్కల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సాయికోటి, అఖిల్ బాబు, డాక్టర్ శృతి, ఇర్రిఫూన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సచివాలయాన్ని సందర్శించిన జిఎస్డబ్ల్యూఎస్ అధికారి

జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామ సచివాలయ కార్యాలయం జిఎస్ డబుల్ ఎస్ అధికారి పి సుబ్బారావు సందర్శించారు తొలుత సిబ్బంది రిజిస్టర్ను పరిశీలించారు డిజిటల్ అసిస్టెంట్ను రిజిస్టర్ గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే విధముగా విధులు చేపట్టాలని ఇలాగే జాగ్రత్తగా చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. వీరి వెంట ఏవో నరసింహ రమణమూర్తి ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ ఉన్నాను.




## స్వచ్ఛమైన నీటితోనే ఆరోగ్యం: స్పెషల్ ఆఫీసర్

ముండ్లమూరు, మేజర్న్యూస్: గ్రామాల్లోని ప్రజలు స్వచ్ఛమైన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలని ఏపీ ఎమ్ఐడి సిపిడి మండల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసులు కోరారు. మండలంలోని వేంపాడు గ్రామంలో 10 కేఎల్ జిఎల్ఎస్ఆర్ ట్యాంక్ జల రక్షా మాస కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో శుభ్రం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఏ.హనుమాన్ బాబు, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని సమస్యలను తెలియచేశారు.



## ఇరుముడి కార్యక్రమంలో యస్టిఆర్, చీకటి

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని పాపి రెడ్డి పల గ్రామానికి చెందిన మురహరి శ్రీనివాసులు ఇరుముడి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి మండల కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య పాల్గొని అయ్యప్ప స్వాములకు పూలమాలలు వేశారు.

# తప్పిపోయిన చిన్నారిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగింత

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు, డిసెంబర్ 12: కారంచేడు గ్రామంలోని మాదిగకుంట, యానాది కాలనీకి చెందిన చిన్నారి చౌటూరి నారేంద్రం ఏడోవ తేదీ ఆదివారం ఉదయం నుండి కనిపించకపోవడంతో, ఆమెను పెంచిన తల్లిదండ్రులు కారంచేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై ఖాదర్ భాషా కేసు నమోదు చేసి గాలింపు ప్రారంభించారు. బాపట్ల ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాలతో, చీరాల డీఎస్పీ ఎండి మొయిన్



పర్యవేక్షణలో, ఇంకోల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వైవి. రామయ్య ఆధ్వర్యంలో కారంచేడు ఎస్సై ఖాదర్ భాషా, ఇంకోల్లు ఎస్సై శంకర్, చిన్నగంజం ఎస్సై రమేష్, ఎస్సై రాజేష్‌లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి రాత్రింబగళ్లు శోధించారు. ముమ్మరంగా సాగించిన గాలింపులో గురువారం చిలకలూరిపేట కృష్ణవేణి క్రాస్ రోడ్ వద్ద చిన్నారిని గుర్తించారు. చిన్నారిని సురక్షితంగా స్టేషన్‌కు తీసుకువచ్చి, ఉన్నతాధికారుల సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ గాలింపు చర్యల్లో బాధ్యతతో వ్యవహరించిన బృందాన్ని ఎస్పీ అభినందించారు.



## కంది పంటలో మేలైన యాజమాన్యం పద్ధతులు పాటించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కంది పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు ఆత్మ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు గురువారం మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో రైతులకు కంది పంట యాజమాన్యంలో 1, పంటల పొలం చుట్టూ సంజా మొక్కజొన్న జొన్న ఎర్ర పంటలో బంతి ఆముదం అతర పంటలు మినుము సన్నగా వాడు నాటుకోవాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు దోమల నివారణకు పసుపు మరియు నీలం రంగు దిగులు అట్టలు 10-20 ఎకరానికి మరియు పురుగు నివారణకు వీరా మోహన్ బట్టలు 5-10 ఎకరానికి పెట్టుకోవాలని ఆ తరువాత వేప నూనె 5 %ఎత్రీ% నెలకి వాడుకుని పురుగు గుడ్డును నివారణకు చేసుకోవచ్చని పర్యవన పరిరక్షణకు చార్ట్ రూపంలో తెలియజేయడం జరిగిందన్నారు.




## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: ఏపిటిఎఫ్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం పిఆర్ సి కమిటీని వెంటనే నియమించి 30శాతం మధ్యంతరభృతి చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపిటీఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు.గురువారం స్థానిక మెయిన్ పాఠశాల ఆవరణలో ఏపిటీఎఫ్ మండలశాఖ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని విశ్రాంత ఉపాధ్యాయుల గ్రాడ్యుటీలీవ్,జీఐఎస్ బిల్లులు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా ఉపాధ్యాయులకు బోధనేతర పనులను విముక్తి కలిగించాలని అనవసర యాప్ లను రద్దుచేయాలని ఉపాధ్యాయుల డిమాండ్లను నెరవేర్చి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపిటీఎఫ్ నాయకులు అన్నారు. ఈ సమావేశంలో ఏపిటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోటశ్రీనివాసులు, జె.యస్.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, సిహెచ్.సునీతాదేవి, డి.పున్నమ్మ, డి.సుబ్బరాయుడు, జి.రామకృష్ణ, డి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, యన్.గాంధీ, కె.చెన్నయ్య,రవీంద్ర, జి.వెంకటేశ్వర్లు, చిన్ననారాయణ, సుబ్బయ్య,ఓ. వెంకటేశ్వర్లు, మధుబాబు,పెంచల నరసయ్య, శ్రీనివాసులు, మాల్యాద్రి, నూతన డీఎస్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డిఎస్పి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషను కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ గురువారం నాడు సందర్శించి స్టేషన్లో ఉన్న అన్ని రికార్డులను పరిశీలించారు రికార్డ్ నిర్వహణ కేసు ఫైల్ల అప్డేషన్ను స్టేషన్ పరిధిలో ఉన్నత ప్రమాణాలు పాటించే విధంగా సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు డి.ఎస్.పి కేసు సిబ్బందికి ప్రజాసేవలో మరింత జాగ్రత్త స్పందన క్రమశిక్షణ పాటించాలని అలాగే అన్ని రికార్డులు కూలంగా అప్డేట్ చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎస్సై కృష్ణ పావనితో పెండింగ్ కేసులను సత్వరంగా నిర్వహించాలని ఆయన అన్నారు స్థానిక ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్లాటుల నిర్మాణం




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జెడ్పి టిసి సభ్యులు నర్రా సుబ్బయ్య నిజాంపట్నంలో వేసిన వెంచర్ (ప్లాట్లు) ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ గురువారం సందర్శించి అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం గ్రామానికి దగ్గరగా ప్రభుత్వ వైద్యశాల ప్రక్కనే ప్లాట్లు నిర్మించడం వల్ల నిజాంపట్నం, రేపల్లె ప్రధాన రహదారి ఉండటం అన్ని హంగులున్న ప్లాట్లు వినియోగదారులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా వెంచర్ నిర్మించడం వినియోగదారులకు ఎంతగానో దోహద పడతాయన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉండే ఈ వెంచర్ ప్లాట్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా నిర్మించాలని అన్నారు. ఆయన వెంట జడ్పీటీసి సభ్యులు నర్రా సుబ్బయ్య, వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ అధ్యక్షులు మైదా నరేష్ యాదవ్, నాయకులు, తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఆర్జేడీ పద్మ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'సంకల్ప-2026' కార్యాచరణ ప్రణాళికను కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు పనితీరును ఇంటర్మీడియట్ విద్య గుంటూరు జోన్ సంయుక్త సంచాలకులు జే. పద్మ పరిశీలించారు .గురువారం ఆమె ఆకస్మికంగా కళాశాలను సందర్శించి బోధనాభ్యాసన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అనుసరించి ఏ బి ,సి కేటగిరీలుగా వర్గీకరించి నిర్వహిస్తున్న పరీక్షల విధానం, ఫలితాల విశ్లేషణను సమీక్షించారు.ప్రభుత్వ కళాశాలల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్జేడీ పద్మ తెలిపారు. ఫలితాల్లో మెరుగుదల సాధించి 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పెంపొందించేందుకు అధ్యాపకులు, సిబ్బంది సమిష్టి కృషి చేయాలని ఆమె సూచించారు. అనంతరం కళాశాల రికార్డులు, సైన్స్ ల్యాబ్‌లు, మిడ్‌డే మీల్ వసతులను పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోలంరెడ్డి రమణారెడ్డి, అధ్యాపకులు కుమ్మరకుంట సురేష్, సిహెచ్ చెన్నకేశవులు, పద్మజ, రవీంద్ర, హనుమంతరావు, రామరాజు, కోటి సాహెబ్, వెంకటరాజు, గురవమ్మ, నాగమణి, ప్రమోద్, వెంకట సురేష్, మార్తమ్మ, మహబూబ్ భాష, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన మండల నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం పెదగొల్లపల్లి గ్రామానికి చెందిన స్టేట్ ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి జగన్‌తో పలు విషయాలు చర్చించడం జరిగింది రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు.



## నీటి సమస్యను పరిష్కరించడమే లక్ష్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: నీటి సమస్యకు శాశ్వితముగా పరిష్కరించడమే ముఖ్య లక్ష్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా ప్రజల ఫిర్యాదు మేరకు గురువారం కనిగిరి పట్టణంలోని రజక బజార్ 14వ వార్డులో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని పైపు లైన్స్ లేకేజీలు వల్ల నీరు వృద్ధాగా పోవడం జరుగుతున్నాయని చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి అధికారులను పిలిపించి త్వరితగతిన నీటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో శాశ్విత నీటి పరిష్కారం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ట్యాంకర్స్ ద్వారా 420నుండి 100 ట్యాంకర్లకు తగ్గించి పైపు లైన్స్ ద్వారా శాశ్విత నీటి పరిష్కారం చూపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాలపై ఎంపిడిఓ సత్యం సమీక్ష

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో గ్రామపంచాయతీ డెవలప్మెంట్ అధికారుల ద్వారా నిర్వహించాల్సిన ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావుతో కలిసి గురువారం నాడు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానంగా కలెక్టర్ వినూత్నంగా ఏర్పాటు చేసిన జల సురక్ష కార్యక్రమం గ్రామపంచాయతీలో దే టుడే ఏప పనులు నిర్వహించారో సమీక్షించడం జరిగింది. అలాగే హౌసింగ్ రీ వెరిఫికేషన్ ప్రాసెస్, డోర్ టు డోర్ కలెక్షన్, ఐవిఆర్ఎస్ పంచాయతీల వారీగా కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు హాజరవుతున్న విధానాన్ని, తీసుకోవాల్సిన చర్యలను వివరించడం జరిగింది. గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా కోసం, అలాగే పారిశుద్ధ్య చర్యలకు ఏ ఏ రకాలైన కార్యక్రమాలు నిర్వహించారు, ఏ విధమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నారో సమీక్షించడం జరిగింది. పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు అందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్వేలు, కార్యక్రమాలను సచివాలయ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు సజావుగా పూర్తి చేసుకుంటూ, జిల్లాలో మండల ప్రగతిని ముందుండేలా చర్యలు తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.




## ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని ఫాక్ట్, ఎరువుల కంపనీ సౌజన్యంతో కె.వి.కె కార్యక్రమ సమన్వయ కర్త డా.జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులను అవసరం మేరకే పొలంలో వాడుకోవాలన్నారు. యూరియా అతిగా వినియోగించడం వల్ల భూసారం కోల్పోయి కొంతకాలానికి ఏ పంటలు పండకుండా నిస్సారంగా మారుతుందని గుర్తుచేశారు. రానున్న కాలంలో ఎరువులు వేసినా పంటపండని పరిస్థితి నెలకొంటుందని వివరించారు. సహజసిద్ధంగా భూసారం పెంచేవిధంగా పిల్లి పెసర, జనుము వంటి పంటలు వేసి దుక్కిలో కలియ దున్నితే భూసారం పెరిగి దిగుబడులు పెరుగుతాయి. భూసార పరీక్షలు చేయించి, లోపం మేరకు జింకు వంటి సూక్ష్మ పోషకాలను వినియోగిస్తే పంటల దిగుబడులు పెరుగుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెరుగుతున్నందున ఆ దిశగా ప్రయత్నించినా భూసారం పెరిగిరానున్న కాలంలో మంచి దిగుబడులు అందుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు టి. వెంకటేశ్వర రెడ్డి, డా. మానస, దర్శి యం.ఎ.ఓ రాధ, విజయవాడ ఫాక్ట్ జోనల్ మేనేజర్ రాఘవేంద్ర, సేల్స్ ఆఫీసర్ లోక్ నాధరెడ్డి, రైతులు పాల్గొన్నారు.